సంపుటి: 1 | సంచిక: 137 | పేజీలు: 6 | వెల: 2/- www.yaadharthavaadhi.in శుక్రవారం, 16 డిసెంబర్ 2022

Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag

బీఆర్ఎస్‌కు ఇక బిఆర్ఎస్

'చాలు దొరా.. ఇక సెలవు' నినాదంతో ప్రజల వద్దకు: జేపీ నడ్డా

కేసీఆర్‌కు కొడుకు, కూతురు, అల్లుడు తప్ప ఎవరూ కనిపించరు
కేంద్ర నిధులతోనే రాష్ట్రంలో రహదారుల నిర్మాణం
ధరణి పోర్టల్‌తో బీఆర్ఎస్ వాళ్ల అక్రమ సంపాదన
కరీంనగర్ సభలో కేసీఆర్‌పై నడ్డా ఫైర్

కరీంనగర్,డిసెంబర్15(యదార్థవాది) బీఆర్ఎస్ రానున్న రోజుల్లో బీఆర్ఎస్‌గా మారి అంతరించి పోతుందని బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా విమర్శించారు. చాలు దొర.. సెలవు దొర నినాదంతో జనంలోకి వెళ్లి కేసీఆర్ ప్రభుత్వానికి స్వస్తి పలుకుతామన్నారు. కరీంనగర్‌లో జరిగిన ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సభలో ఆయన ప్రసంగించారు. ఉద్దిట్టి ఎగరలేనమ్మ.. స్వర్గానికి ఎగురుతాను అన్నట్టుగా కేసీఆర్ అతిగా ఆలోచిస్తున్నారు. త్వరలోనే కేసీఆర్ బీఆర్ఎస్ తీసుకునే సమయం అసన్నమైందన్నారు. ఒకప్పుడు మిగులు బడ్జెట్ రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టేందు కేసీఆర్ తీరు విమర్శించారు. 3.92 లక్షల కోట్ల లోటులో ప్రస్తుతం తెలంగాణ ఉందన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బీజేపీ వెంటే ఉంటారని నడ్డా అన్నారు. గత బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం నిధులతో తెలంగాణలో 4,996 కిలోమీటర్ల రహదారుల నిర్మాణం జరిగిందని తెలిపారు. బీజేపీ యాత్రను అడ్డుకునేందుకు బీఆర్ఎస్ వాళ్లు ప్రయత్నించారు. వాళ్లకు నోటికటి చెప్పలబ్బు కున్న.. ఇది ప్రజాస్వామ్యం.. దీంలో ఇతరుల గొంతు నొక్కే ప్రయత్నం జరగకూడదు.. ఒకవేళ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తే ప్రజలు నిలువుగా బొందపెడ్తరని కేసీఆర్ తెలుసుకోవాలని అన్నారు. బండి సంజయ్ యాత్రలో కరీంనగర్ కు మంచి పార్లమెంటు సభ్యుడు దొరికాడని జేపీ నడ్డా అన్నారు. ప్రజాసంగ్రామ యాత్రను ఇంటింటికి చేయిస్తామని తెలిపారు. దళిత బర్రానికి కేంద్ర సర్కారు ఎంతో గర్వింపు ఇస్తోందన్.. పదుల సంఖ్యలో దళిత వర్గం వారికి కేంద్ర మంత్రి పదవులు ఇచ్చినట్లు తెలిపారు. రాష్ట్రపతి స్థానాన్ని

మిగతా 2లో..

దళితుడిని చంపిన ఎమ్మెల్సీకి
గజమాలతో స్వాగతామా..

- దళితులు మా బంధువులు.. మేనత్త, మేన మామలన్న జగన్
- ప్రభుత్వం అనంతబాబు పక్షమా? హత్యకు గురైన దళితుడి పక్షమా?
- మండిపడ్డ టిడిపినేత వర్ల రామయ్య

అమరావతి డిసెంబర్ 15 (యదార్థవాది) దళితుల పట్ల ప్రభుత్వం తీరు అమానుషంగా ఉందని టీడీపీ సీనియర్ నేత వర్ల రామయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు దళితుడిని చంపి డోర్ డెలివరీ చేస్తే కేసు దర్యాప్తు చేయడానికే పోలీసులు ఇష్టపడ లేదన్నారు. అనంతబాబు నచ్చిలుడని చెప్పే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చాక జగన్ అనలు స్వరూపం బయట పడిరదన్నారు. ప్రభుత్వం అనంతబాబు పక్షమా? హత్యకు గురైన దళితుడి పక్షమా? అని ఆయన ప్రశ్నించారు. దళితుడిని చంపిన అనంత బాబుకు గజమాల వేసి ర్యాలీగా తీసుకెళ్తారా..? అంటూ టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆయన మీడియాతో మాట్లాడారు. 'ఓ దళితుడ్ని హత్య చేసి అనంతబాబు జైల్లో ఉంటే శిలాఫలకాల మీద పేర్లు వేస్తారా..? జైలు నుంచి వచ్చే దాకా కొన్ని ఫారంలో త్యవాలు ఆపేస్తారా..? అనంతబాబు నచ్చిలుడని చెప్పే ప్రయత్నం చేస్తారా..? దళితులు మా బంధువులు..మేనత్త,మేన మామలని జగన్ గతంలో చెప్పారు. దళితుల పట్ల జగన్‌కు బంధు ప్రీతి ఎలా ఉంటుంది..? జగనేరో చుట్టరికం ఉంటుందనుకుని ఓట్లేశారు. అధికారంలోకి వచ్చాక జగన్ అనలు స్వరూపం బయట

మిగతా 2లో..

వ్యవసాయానికి మీటర్లలో ... వేయి కోట్ల కుంభకోణం

- ఆరు వేల విద్యుత్ మీటర్ ను 30 వేల కొనుగోలుకు సిద్ధమైన ప్రభుత్వం
- మాజీమంత్రి చింతా మోహన్ ఆరోపణలు

నెల్లూరు, డిసెంబర్15 (యదార్థవాది) :ఆంధ్రప్రదేశ్‌లో రూ. 1,000 కోట్ల అవినీతికి రంగం సిద్ధమైందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ ఆరోపించారు. వ్యవసాయానికి మీటర్లు బిగించే నెపంతో ఈ తతంగం సాగుతోందని విమర్శించారు. ఈ మేరకు నెల్లూరులో చింతా మోహన్ మీడియాతో మాట్లాడుతూ ఆరు వేల విలువైన మీటర్‌ను రూ. 30 వేలకు

మిగతా 2లో..

ఎన్నికలు వస్తున్నాయి.. అవినీతికి చోటు ఇవ్వొద్దు

మైలవరం కార్యకర్తలతో సీఎం వైయస్ జగన్ భేటీ

ఆదేవల్లి డిసెంబర్ 15 (యదార్థవాది) వచ్చే ఎన్నికల్లో 175కు 175 అసెంబ్లీ స్థానాల్లో గెలుపొందడమే మన టార్గెట్ అని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదేవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో గురువారం మైలవరం నియోజకవర్గం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం వైయస్ జగన్ మాట్లాడుతూ మరో 16 నెలల్లో ఎన్నికలు రానున్నాయి. అందుకు చాలా టైమ్ ఉంది కదా అని అనుకోవద్దు. గడప గడపకూ కార్యక్రమంతో ప్రజలమైన్ అడుగులు వేగంగా వేస్తున్నాం. ఇ అడుగులు చూస్తే, ఏ స్థాయిలో ఉన్నాయంటే.. మైలవరం నియోజకవర్గంలో సుమారు 89 శాతం ఇళ్లకు మేలు జరిగింది. వివిధ పథకాల్లో

మిగతా 2లో..

కల్తీ మద్యం మృతులకు ప్రభుత్వం బాధ్యత వహించదు

- బిహార్ కల్తీ మద్యం కేసులో 39కి చేరిన మృతుల సంఖ్య
- కల్తీమద్యం మృతులకు పరిహారం ఇవ్వలేమన్న సిఎం నితీశ్
- మద్య నిషేధాన్ని విస్తృతంగా ప్రచారం చేస్తున్నామని వెల్లడి

2లో..

కాంగ్రెస్ తో పాత్తు కోసమే.. బిఆర్ఎస్

- ఇక కాంగ్రెస్‌తో దోస్తీ రాజకీయాలు
- ఎంఐ ధర్మపురి అర్వింద్ విమర్శలు

కరీంనగర్,డిసెంబర్15(యదార్థవాది) ఎన్నికల కంటే ముందే బీఆర్ఎస్ ఖతమైందని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. హోసూల అమల్లో కేసీఆర్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. బీజేపీకి, మోదీకి వ్యతిరేకంగా కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీని పెట్టారన్నారు. కరీంనగర్‌లో బండి సంజయ్ బడి ప్రజా సంగ్రామ

మిగతా 2లో..

నవీన్‌రెడ్డి కస్టడీని కోరిన పోలీసులు

కస్టడీకి ఇస్తేనే నిజాలు తెలుస్తాయి అంటున్న పోలీసులు

2లో..

స్మార్ట్‌సిటీ ఒక్కటైనా పూర్తయిందా

- పార్లమెంటులో గల్లా జయదేవ్ ప్రశ్నకు.. తడబడ్డ కేంద్రమంత్రి

దేశంలో న్యాయమూర్తుల
కొరత

- కొలీజయం వ్యవస్థపై సుప్రీంకోర్టు, కేంద్రానికి మధ్య మాటల యుద్ధం
- దేశంలో ఐదు కోట్లకు పైగా పెండింగ్ కేసులు
- జడ్జీల నియామకంలో ప్రభుత్వానిది పరిమిత పాత్ర
- న్యాయశాఖ మంత్రికిరణ్

న్యూఢల్లీడిసెంబర్ 15 (యదార్థవాది) జడ్జీల నియామకానికి సంబంధించిన కొలీజయం వ్యవస్థపై సుప్రీంకోర్టు, కేంద్రానికి మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. తాజాగా పార్లమెంటులో న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు మరోసారి కొలీజయం వ్యవస్థపై కీలక వ్యాఖ్యలు చేశారు. జడ్జీల నియామకంలో ప్రభుత్వానికి పరిమిత పాత్ర అని, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. అధిక సంఖ్యలో కేసులు పెండిరగ్‌లో ఉన్నాయన్న ప్రశ్నకు సమాధానమిస్తూ కొలీజియం వ్యవస్థపై వివరణలు చేశారు. న్యాయమూర్తుల భారీల కారణంగా దాదాపు ఐదు కోట్లకు పైగా కేసులు పెండిరగ్ ఉన్నాయని, ఇది ఆందోళన కలిగించే అంశమని అన్నారు. పెండిరగ్ కేసులను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం

మిగతా 2లో..

సరికొత్త సాంకేతిక పరిజ్ఞానం, అత్యాధునిక వ్యవస్థలతో అభివృద్ధి చేసిన అగ్ని-5 క్షిపణిని భారత్ విజయవంతంగా ప్రయోగించింది. ఒడిశా తీరంలోని అబ్దుల్ కలాం దీవి నుంచి ఈ భారీ క్షిపణి సోమవారం 5.30 గంటలకు గగన తలంలోకి దూసుకెళ్లింది.

స్మార్ట్‌సిటీ ఒక్కటైనా పూర్తయిందా

సూర్యాపేట్ డిసెంబర్ 15(యాదార్థవాది) అమరావతి నిర్మాణంపై పార్లమెంటులో తెలుగు దేశం ఎంపీ గల్లా జయదేవ్ గళం విప్పారు. ప్రత్యేక్తరాల సమయంలో స్మార్ట్ సిటీలో భాగంగా చేపట్టాల్సిన పనుల నంగతేంటని గల్లా ప్రశ్నించారు. ఒక్క ప్రాజెక్టును ఎందుకు పూర్తి చేయలేక పోయిందని కేంద్రాన్ని నిలదీశారు. ప్రాజెక్టులను పూర్తి చేయలేకపోవడానికి నర్లన కారణాలు చెప్పలేక కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రి కేంద్ర మంత్రి హర్‌దీప్ సింగ్ పూరి తడబడ్డారు. అమరావతిలో మొత్తం 21 ప్రాజెక్టులు చేపట్టాలని నిర్ణయించినట్లు కేంద్ర మంత్రి తెలిపారు. రూ.2046 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టులను పూర్తి చేయాలని సంకల్పించినట్లు పేర్కొన్నారు. కేంద్రం వాటాగా రూ.488 కోట్లు కూడా విడుదల చేసిందని వెల్లడిరచారు. కేంద్రం నిధులిచ్చిన పెద్దగా చెప్పుకునే విధంగా అక్కడ పనులు మాత్రం జరగలేదని మంత్రి స్పష్టం చేశారు. పనులు పూర్తి కాకపోవడానికి కారణాలను మాత్రం వివరించలేకపోయారు.

నేడు ఐఎస్‌బి 20ఏళ్ల వార్షికోత్సవం

మొదలిపేజీ తరువాయి..

5 గంటలకు ఐఎస్‌బీ ఆవిర్భావ మహోత్సవ వేడుకలు జరుగనున్నాయి. ఈ వేడుకలకు టీడీపీ అధినేత ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. ఇందులో భాగంగా ఐఎస్‌బీ విద్యార్థులతో చంద్రబాబు ముఖాముఖీ చర్చలో పాల్గొననున్నారు. ముఖ్యమంత్రి రాష్ట్ర ముఖ్యమంత్రిగా నాడు హైదరాబాద్‌లో ఐఎస్‌బీ ఏర్పాటుకు చంద్రబాబు ఎంతగానో కృషి చేసిన విషయం తెలిసిందే. 2001లో నాటి ప్రధాన మంత్రి వాజ్‌పేయి చేతుల మీదుగా హైదరాబాద్ ఐఎస్‌బీ సంస్థ ప్రారంభమైంది. అనేక రాష్ట్రాల పోటీ మధ్యన ప్రతిష్టాత్మక సంస్థను నాడు రాష్ట్రానికి తీసుకువచ్చిన ఘనత చంద్రబాబుకే దక్కింది.

కాంగ్రెస్ తో పొత్తు కోసమే బిఆర్ఎస్

మొదలిపేజీ తరువాయి..

భూత మాంఛు సభలో అరవింద్ మాట్లాడారు. బీఆర్ఎస్ కు నిధానం, ఎజెండా అంటూ ఏమీ లేదని, కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకునేందుకే బీఆర్ఎస్ ఏర్పాటని ఆరో మించారు. ఈ విషయం కార్యకర్తలకు తెలియాలి కానీ..సాయకుల్ మేల్మోవాలన్నారు. తెలంగాణలో జేఈర్ కాంగ్రెస్‌తో కుమ్మక్కయ్యారని ఆరోపించారు. కాంగ్రెస్ నేత్రు, టీకెఆర్ ఏకేరే డ్రిన్ చేస్తారని విమర్శించారు. బీఆర్ఎస్ తో కేసీఆర్ దేశమంతా తిరుగుతూ కేటీఆర్‌కు రాష్ట్ర అప్పగిస్తాడట సీనీ నటులతో, రాజ్ ముఖ్రకే లు మనరం తప్ప, కేటీఆర్ ఫ్రజలకే రానని అరవింద్ అన్నారు. ఇక మొన్నటి బాకా తనని మోదీ, చెంబాడ ఓడిస్తానన్న కవిత ఇప్పుడు తన తండ్రి చెప్పిన చోట పోటీ చేస్తుందట కవిత తన మీద పోటీ చేయాలని, దైర్యం లేకపోతే కేసీఆర్ ను ఇందూరు నుంచి పోటీకి దిగమని చెప్పాలని అరవింద్ డిమాండ్ చేశారు. బీజేపీ వస్తేనే అవినీతి రహిత పాలన వస్తుందని, దబుల్ ఇంజన్ సర్కార్ లక్ష్యంగా పని చేస్తామని ప్రజలకు విజ్ఞప్తినిస్తారు.

వ్యవసాయానికి మీటర్లలో ... వేయి కోట్ల కుంభకోణం

మొదలిపేజీ తరువాయి..

కొనేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందని ఆరోపించారు. రాష్ట్రంలో సంక్షోభం తప్ప సంక్షేమం లేదన్నారు. విద్యుత్ మీటర్ల కొనుగోలులో భారీ స్కామ్ దాగి ఉందని దీనిపై సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. 26 జిల్లాలకు గాను, ఒక్కో జిల్లాకు ఒక్కో ఎమ్మెల్యే సీట్లు దొరుకుతే 26 ఎమ్మెల్యే సీట్లు వైసీపీ గెలిచే అవకాశం ఉందని చింతా మోహన్ లోగ్యం చెప్పారు. ఇక రాష్ట్రంలో ఐఏఎస్ అధికారుల పనితీరు అధ్వానంగా ఉందన్నారు. సచివాలయానికి ఐఏఎస్ అధికారులు రావడం లేదని పనులు జరగడం లేదని విమర్శించారు. జిల్లాల్లో కొందరు కొత్తవారు, ఎమ్మెల్యేలు, మంత్రులు కాంట్రాక్టరు కుమ్మక్కై ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని చింతా మోహన్ ఆరోపించారు. ఇటాలి వెంకిత్రిలో ఎస్సార్ శంకరన్ బాంటి ఐఏఎస్ అధికారులు అంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. గ్రామాల్లో ప్రజలు దుర్గం బీభత్సాన్ని అనుభవిస్తున్నారని అక్షేపించారు. మోకిక నదువాయాల కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని చెప్పారు.

దళితుడిని చంపిన ఎమ్మెల్యేకి గజమాలతో స్వాగతామా..

మొదలిపేజీ తరువాయి..

పదిలి. అనంతబాబు ఓ దళితుడ్ని చంపి డోర్ లెలపరి చేస్తే.. కేసు దర్యాప్త చేయడానికి కూడా పోలీసులు ఇష్టపడ లేదు. ఓ పోలీస్ కానిస్టేబులును ఎంక్వైరీ చేయమంటే ఈపాటికి తేల్చేసేవారు. దళితుడ్ని హత్య చేస్తే కొమ్మిని సార్లు తప్పుడు ఛార్జ్‌షీట్లు రాశాలు చేస్తారా..? డ్రైవర్ సుబ్రమణ్యాన్ని అనంతబాబు ఎందుకు చంపారో ఇప్పటికీ తేల్చలేదు. సుబ్రమణ్యం వద్ద అనంతబాబు గట్టు ఏముందో తేల్చారా..? ప్రభుత్వం అనంతబాబు పక్షమా..? హత్యకు గురైన దళితుడు సుబ్రమణ్యం పక్షమా..? కేసును సీబీఐకు అప్పగించాలని ప్రభుత్వం డిమాండ్ చేయాలి. అనంతబాబు బయటకు రావడంతో సుబ్రమణ్యం కుటుంబం ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతుకుతున్నారు. సుబ్రమణ్యం కుటుంబానికి.. దళిత సంఘాల నేతలకు ప్రభుత్వం రక్షణ కల్పించాలి. తలంచుకుని వెళ్లాలని అనంతబాబు బైలు నుంచి రాగానే చేయి ఊపుతూ వెళ్లారా..? అనంతబాబు చేపట్టిన ర్యాలీ చూసి దళిత ముంత్రులు, వైసీపీ ఎమ్మెల్సీల గుంటెల్లో ముల్లు గుచ్చుకోలేదా..? దళిత మంత్రులు ఇంకా కేబినెట్‌లో ఉండరులో అర్థం ఉందా..? సీఎం అనే ఇసుప పొరాల కింద దళితులను జగన్ తొక్కుతున్నారు. ఎంతో మంది దళితులని ఈ ప్రభుత్వం ఇబ్బందులు పెట్టింది. దళితులు.. జగన్ బందువులైతే కిమ్మనకుండా ఎందుకుంటున్నారు..? అని వర్ర రామయ్య నిలదీశారు.

నవీన్ రెడ్డి కస్టడీని కోరిన పోలీసులు

హైదరాబాద్ డిసెంబర్ 15 (యదార్థవాది) మున్ముగోడ కిడ్నాప్ కేసులో ప్రధాన నిందితుడైన నవీన్ రెడ్డి కస్టడీ కోరుతూ అధికర్ల పోలీసులు ఇఖ హీంపట్నం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. నవీన్ రెడ్డిని వారం రోజుల పాటు కస్టడీ కోరుతూ పిటిషన్ వేశారు. బదుగురు నిందితులను కస్టడీలోకి ఇవ్వాలని న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. బుధవారం నవీన్ రెడ్డిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. నిందితుడు నవీన్ రెడ్డిని కస్టడీ లోకి తీసుకుంటే మరిన్ని విషయాలు వెలుగు లోకి వస్తాయని పోలీసులు భావిస్తున్నారు. మున్ముగోడ కిడ్నాప్ కేసు నిందితుడు నవీన్ రెడ్డి కన్నెవన స్టేట్‌మెంట్‌లో పలు కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. ప్రేమ నిరాక రించినందునే వైభవిని వేధించినట్లు నవీన్ రెడ్డి అంగీకరించాడు. వైభవి స్నేహితురాలి ద్వారా తనకు అమె పరిచయమైందని నవీన్ పోలీసులకు చెప్పాడు. వైభవితో కలిసి బ్యాంకింటన్ అవేదానిని, అమెను పెళ్లి చేసుకోవాలనే ఉద్దేశంతో ఫోటోజ్ ను వైభవి ముందు పట్టానని అన్నాడు. అవి తన ప్రమేయం నిరా కరించడంతో వైభవి తండ్రికి విషయం చెప్పినా వారు అంగీకరించలేదని దీంతో అమెను ఎలాగైనా సొంతం చేసుకోవాలన్న ఉద్దేశంతో వేరింపులు మొదలు పెట్టానని నవీన్ రెడ్డి అంగీకరించినట్లు తెలుస్తోంది. ఫేక్ ఐస్టాగ్రామ్ అకౌంట్ క్రియేట్ చేసి ఫొటోలు, వీడియోలు పెట్టడంతో పాటు అమె ఇంటి ముందు ల్యాండ్ తీసుకుని ఇల్లు వేశానని నవీన్ రెడ్డి చెప్పాడు. వైభవితి నిశ్చితార్థం జరుగుతుందని తెలుసుకున్న తాను తన వద్ద పని చేసే వారందరిని తీసుకెళ్లి అమె కుటుంబ సభ్యులపై దాడి చేసి ఫర్నీచర్ ధ్వంసం చేసినట్లు అంగీకరించాడు. వైభవిని కిడ్నాప్ చేసి కారులో అమెను బెదిరింపులు పెట్టినట్లు చెప్పాడు. పోలీసులు తన కోసం వెతుకుతున్న విషయం తెలిసి వైభవిని క్షేమంగా అమె ఇంటి వద్ద వదిలి తాను గోవాకు పారిపోయినట్లు నవీన్ రెడ్డి వెల్లడించాడు. వైభవిపై అమెతనై ప్రేమ ఉన్నందునే అమెను క్షేమంగా ఇంటికి పంపించినట్లు పోలీసులకు చెప్పాడు. యాదశ కిడ్నాప్ కేసులో నిందితుల కస్టడీ పిటిషన్‌పై విచారణ జరిగింది. కిడ్నాప్ కేసుకు సంబం ధించిన కీలక సమాచారాన్ని నిందితుల నుంచి రాబట్టాల్సి ఉందని పోలీసులు తమ కస్టడీ పిటిషన్ లో పేర్కొన్నారు. నిందితుల నుంచి ప్రాసిక్యూషన్ కు సంబంధించిన వివరాలు రికార్డ్ చేయాల్సి ఉందని కోర్టుకు వివరించారు. నాగారం ఠాసుపకాశ్ (20), రాహుల్ సాయినాథ్ (22), గానోజ ప్రసాద్ (25), కోతి హరి (30), బోని వెళ్ళశ్వర్‌రావు (26)లను కస్టడీకి అప్పగించాలని కోరుతూ అధికర్ల పోలీసులు రాఖల చేసిన పిటిషన్‌పై ఇఖహీంపట్నం కోర్టులో విచారణ నిర్వహించారు.మరోవైపు ఈ కేసులో ప్రధాన నిందితుడు నవీన్‌రెడ్డి మంగళవారం గోవాలో పోలీసులకు చిక్కిన విషయం తెలిసిందే. అతడిని ఇప్పటికే హైదరాబాద్‌కు తీసుకొచ్చిన పోలీసులు రాత్రి ఇఖహీం పట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం నవీన్‌రెడ్డిని ఇఖ హీంపట్నం కోర్టులో ప్రవేశపెట్టారు. అయితే నవీన్ రెడ్డిని మెజిస్ట్రేట్ ఎదుట ప్రవేశపెట్టేందుకు తీసుకెళ్లే క్రమంలో అతడు మాస్క్ తీసిన మీడియాతో మాట్లా డే ప్రయత్నం చేశాడు. అయితే నాట్ సేడ్ అంటూ నవీన్ అరిచాడు. నేను ఒక గంట మాట్లాడిన వీడియో ను రిలీజ్ చేస్తే పోలీసులు మాత్రం కొద్దిగానే విడుదల చేశారని కామెంట్ చేశాడు. ఆ కొద్దిపాటి వీడియోను చూపించి నేను తప్పు ఒప్పుకున్నట్లు చిత్రీకరించారని ఆరుస్తూ చెప్పాడు. ఈ కేసులో రుమన, వసన్ ఇంకా పరారీలో ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు. వారికోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి.

ఎన్నికలు వస్తున్నాయి.. అవినీతికి చోటు ఇవ్వొద్దు

మొదలిపేజీ తరువాయి...

ప్రభుత్వ నగదు బదిలీ (డీబీటీ) ద్వారా దాదాపు రూ.900 కోట్ల నగదు నియోజకవర్గంలోని ఖక్షకు చేరింది. ఫతి ఇంట్లో ఎంతెంత మేలు జరిగిందన్న పూర్తి వివరాలు కూడా ఉన్నాయి. ఇంత మంచి చేసిన ప్రభుత్వాన్నికి మీ ఆశీర్వాదం కావాలన్న గొప్ప కార్యక్రమం. ఎక్కడైనా, ఎవరైనా మిగిలిపోయి ఉంటే, వారిని వదలకుండాడా మంచి చేయడం కోసం కూడా గడపగడపకూ కార్యక్రమం.

ఆ నిధులతో ఎంతో అభివృద్ధి

మరోవైపు ఫతి సచివాలయంలో అభివృద్ధి పనుల కోసం రూ.20 లక్షలు కేటాయించాం. ఫతి ఎమ్మెల్యే తన నియోజకవర్గంలో ఫతి ఇంటికి వెళ్లాలి. ఫతి సచివాలయంలో కనీసం 2 రోజులు తిరగాలి. కనీసం రోజుకు 5 లేక 6 గంటలు గడపాలని చెబుతున్నాం. దాని పల్ల ఎమ్మెల్యేలు మీకు దగ్గర అవుతారు. దాంతో సచివాలయాలు మీకు మరింత చేరువవుతాయి. ఇంకా రూ.20 లక్షల పనుల పల్ల గ్రామంలో ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతాయి. పీటర్‌పుంటి కోసమే గడప గడపకూ కార్యక్రమం. పచ్చే జనవరి నుంచి ఆదుగులు ఇంకా మోగంగా ముందుకు పదనున్నాయి. బూత్ కమిటీలు ఏర్పాటు చేయబోతున్నాం. ప్రతి సచివాలయానికి ముగ్గురు కన్వీనర్లు. వారిలో ఒకరు మహిళ. వారిని ఎమ్మెల్యే ఎంపిక చేస్తారు. అంగే ప్రతి 50 ఇళ్లకు ఒకరు గృహ సారథులు. ఒక తమ్ముడు. ఒక చెల్లెమ్మ ఉంటారు. వారు ప్రతి ప్రభుత్వ ప్రజలకు ఇంకా బాగా అందజేస్తారు. ప్రతి పనిలో భాగస్వామ్యులవు తారు. తద్వారా ఏ ఒక్కరూ మిస్ కాకుండా చూస్తారు.

టార్గెట్ 175:

ఈసారి మన టార్గెట్ 175కు 175. అదే మన లక్ష్యం. అది కష్టం కూడా కాదు. ఎందుకంటే గతంలో వినాదూ లేని విధంగా ఇవాళ వరసాలను సాగుతోంది. కుప్పంలో గతంలో చేరే పార్టీ గెలవ లేదు. కానీ ఇవాళ సర్పంచ్ వరసాలు, మున్సపాలి టీతో సహా. అక్కడ అన్నీ గెల్చాం. గ్రామాన్ని ఒక యూనిట్‌గా తీసుకుంటే, 89 శాతం ఇళ్లకు పూర్తి పారదర్శకంగా ప్రతి ఒక్కటి అందుతోంది. ఎక్కడ అవినీతికి తావు లేదు.సచివాలయాలు ఇంటి గడప వద్దే సేవలుఅందిస్తున్నాయి. ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వలంటీర్లు. ప్రతి 50 ఇళ్లకు ఇక వలంటీర్. ప్రతి ఒక్కరిని చేయి పట్టుకుని నడిపిస్తున్న వ్యవస్థ. ప్రతి గ్రామంలో ఇంగ్లిష్ మీడియం స్కూల్. నాడు–నేడుతో స్కూళ్ల రూపురేఖలు పూర్తిగా మారు. అరు నెలల్లో డిజిటల్ క్లాస్‌రూమ్స్ రాలోతున్నాయి. ఇంకా అర్భీకేలు. ప్రతి అదుగులో రైతు చేయి పట్టుకుని నడిపిస్తున్నవ్యవస్థ. విలేజ్ క్లినిక్స్. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్. ఆ విధంగా గ్రామాలు రూపురేఖలు పూర్తిగా మారిపోతున్నాయి. సచివాలయాల మొదలు విలేజ్ క్లినిక్ వరకు ఎన్నో మార్పులు బోటు చేసుకుంటున్నాయి. ఇంకా ఎక్కడా అవినీతికి తావు లేకుండా పథకాలు అందుతున్నాయి.గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుంటే 89 శాతం ఇళ్లకు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయి. కాబట్టి 175 సీట్లు గెల్చుకోవడం సాధ్యం. కాగా, అందుకు రెండు జరగాలి. ఒకటి యుదాపిడిగా పరకాలు అమలు చేయడం కాగా, రెండోటి మీరు, ఎమ్మెల్యే కలిసి. అందరూ ఒక్కట్టి.. మనం చేస్తున్న పని ప్రతి ఇంట్లో వివరించి, వారి ఆశీర్వాదం తీసుకోవాలి. అలా అందరూ కలిసిక ట్టుగా పని చేస్తే మొత్తం 175 సీట్లు గెల్చుకోగలం. ఇవన్నీ సమంగా జరగడం కోసమే నియోజకవర్గాల వారీగా సమీక్షలు నిర్వహిస్తున్నాం. ప్రైవవరం ఎమ్మెల్యే వనంత వెంకట కృష్ణప్రసాద్. పార్టీ రీజనల్ కోఆర్డినేటర్లు అళ్ల అయోధ్య రామిరెడ్డి మర్రి రాజశే ఖర్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

కల్తీ మద్యం మృతులకు ప్రభుత్వం బాధ్యత వహించదు

పొన్నా డిసెంబర్ 15 (యదార్థవాది) కల్తీ మద్యంలో మృతి చెందిన వారికి పరిహారం ఇవ్వడం కుదరదని సీఎం నితీశ్ కుమార్ తేల్చిచెప్పారు. కల్తీ మద్యంతో ప్రాణాలు పోతాయని తెలిసే తాగే దానికి ప్రభుత్వం బాధ్యత చహించదన్నారు. బీహార్‌లో కల్తీ మద్యం తాగి ప్రజలు చనిపోతున్న ఘటనలపై మండిపడిన సీఎం నితీశ్ కుమార్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇటీవల కల్తీ మద్యం తాగి ముగ్గురు వ్యక్తులు మృతిచెందిన వారికి నష్టపరిహారం ఇవ్వాలని గతంలో కొందరు డిమాండ్ చేశారని, కానీ కొందరు ఎప్పుడూ సమస్యలు సృష్టిస్తుంటారని, అలాంటి వాళ్లను పట్టుకోమని అధికారులకు అదేశించినట్లు సీఎం నితీశ్ తెలిపారు. బిజెపి నష్టపరిహారం డిమాండ్ చేయడాన్ని తప్పుపట్టారు. బిహార్ లో జరిగిన కల్తీ లిక్కర్‌కల్ ఘటనపై శీతాంగా చర్చ సాగుతోంది. కల్తీ లిక్కర్ తాగే వాడు చనిపోవడం సాధారణమైన విషయమేనా న్నారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్న ఆయన.. తాము రాష్ట్ర వ్యాప్తంగా మద్యం నిర్వహించే వాళ్లను పట్టుకోవాలని ఆదేశించినట్లు సీఎం నితీశ్ తెలిపారు.మద్య నిషేధం వల్ల చాలా మంది ప్రజలు బెనిఫిట్ పొందారని, ఎంతో మంది మద్యాన్ని త్యజించారని, ఇది మంచి పరిణామం అని, అనేక మంది మద్య నిషేధ నిర్ణయాన్ని స్వాగతించారని, అందుకే మద్య నిషేధ నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోబోదని అధికారులకు అదేశించినట్లు సీఎం నితీశ్ తెలిపారు. బిజెపి నష్టపరిహారం డిమాండ్ చేయడాన్ని తప్పుపట్టారు. బిహార్ లో జరిగిన కల్తీ లిక్కర్‌కల్ ఘటనపై శీతాంగా చర్చ సాగుతోంది. కల్తీ లిక్కర్ తాగే వాడు చనిపోవడం సాధారణమైన విషయమేనా న్నారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్న ఆయన.. తాము రాష్ట్ర వ్యాప్తంగా మద్యం నిర్వహించే వాళ్లను పట్టుకోవాలని ఆదేశించినట్లు సీఎం నితీశ్ తెలిపారు.మద్య నిషేధం వల్ల చాలా మంది ప్రజలు బెనిఫిట్ పొందారని, ఎంతో మంది మద్యాన్ని త్యజించారని, ఇది మంచి పరిణామం అని, అనేక మంది మద్య నిషేధ నిర్ణయాన్ని స్వాగతించారని, అందుకే మద్య నిషేధ నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోబోదని అధికారులకు అదేశించినట్లు సీఎం నితీశ్ తెలిపారు. బిజెపి నష్టపరిహారం డిమాండ్ చేయడాన్ని తప్పుపట్టారు. బిహార్ లో జరిగిన కల్తీ లిక్కర్‌కల్ ఘటనపై శీతాంగా చర్చ సాగుతోంది. కల్తీ లిక్కర్ తాగే వాడు చనిపోవడం సాధారణమైన విషయమేనా న్నారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్న ఆయన.. తాము రాష్ట్ర వ్యాప్తంగా మద్యం నిర్వహించే వాళ్లను పట్టుకోవాలని ఆదేశించినట్లు సీఎం నితీశ్ తెలిపారు.మద్య నిషేధం వల్ల చాలా మంది ప్రజలు బెనిఫిట్ పొందారని, ఎంతో మంది మద్యాన్ని త్యజించారని, ఇది మంచి పరిణామం అని, అనేక మంది మద్య నిషేధ నిర్ణయాన్ని స్వాగతించారని, అందుకే మద్య నిషేధ నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోబోదని అధికారులకు అదేశించినట్లు సీఎం నితీశ్ తెలిపారు. బిజెపి నష్టపరిహారం డిమాండ్ చేయడాన్ని తప్పుపట్టారు. బిహార్ లో జరిగిన కల్తీ లిక్కర్‌కల్ ఘటనపై శీతాంగా చర్చ సాగుతోంది. కల్తీ లిక్కర్ తాగే వాడు చనిపోవడం సాధారణమైన విషయమేనా న్నారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్న ఆయన.. తాము రాష్ట్ర వ్యాప్తంగా మద్యం నిర్వహించే వాళ్లను పట్టుకోవాలని ఆదేశించినట్లు సీఎం నితీశ్ తెలిపారు.మద్య నిషేధం వల్ల చాలా మంది ప్రజలు బెనిఫిట్ పొందారని, ఎంతో మంది మద్యాన్ని త్యజించారని, ఇది మంచి పరిణామం అని, అనేక మంది మద్య నిషేధ నిర్ణయాన్ని స్వాగతించారని, అందుకే మద్య నిషేధ నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోబోదని అధికారులకు అదేశించినట్లు సీఎం నితీశ్ తెలిపారు. బిజెపి నష్టపరిహారం డిమాండ్ చేయడాన్ని తప్పుపట్టారు. బిహార్ లో జరిగిన కల్తీ లిక్కర్‌కల్ ఘటనపై శీతాంగా చర్చ సాగుతోంది. కల్తీ లిక్కర్ తాగే వాడు చనిపోవడం సాధారణమైన విషయమేనా న్నారు. ప్రజలు జాగ్రత్తగా



చీఫ్ సెక్రెటరీకి నారా చంద్రబాబు నాయుడు లేఖ

తుపాను కారణంగా రైతులకు వేల కోట్ల నష్టం జరిగిందన్న చంద్రబాబు
రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శ
తక్షణమే పరిహారం ఇవ్వాలని డిమాండ్

హైదరాబాద్,డిసెంబర్ 15 (యదార్థవాది) మాండూస్ తుపాను కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవ డంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని టీడీపీ అధినేత చంద్రబాబు విమర్శించారు. లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగి రైతన్నకు కన్నీరు మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతపురం, కడప, అన్నమయ్య, నెల్లూరు, ఒంగోలు, గుంటూరు, కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాల్లో రైతులు తీవ్రంగా నష్టపో యారని చెప్పారు. అనంతపురం జిల్లాలో వరి పంట, అపరాలు, కడప, అన్నమయ్య జిల్లాలలో అరటి, బొప్పాయి, అపరాలు, నెల్లూరులో వరి నార్లు, ప్రకాశంలో పొగాకు, పప్పు శనగ, మిరప, ధాన్యం, ప్రత్తి, మినుము, గుంటూరులో వరి, మిరప, కృష్ణాలో వరి, అపరాల పంటలకు తీవ్ర నష్టం జరిగిందని తెలిపారు. పత్తి, మిరప, సెనగ, పొగాకు, మినుములతో పాటు ఉద్యాన పంటలకూ తీవ్ర నష్టం వాటిల్లిందని అన్నారు. నేనిన పత్తనాలు కుళ్లిపోవడం, మొలకెత్తిన పోట మొక్కలు కొట్టుకుపోవడం, చెట్టునేనరం జరిగిం దని... కోతకొచ్చిన వరి పంట నీటమునగలందో పాటు అరబెట్టిన ధాన్యం తడిసిందని చెప్పారు. ఈ తుపానుతో రైతులకు వేల కోట్ల నష్టం జరి గిందని... అయినా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉందని విమర్శించారు. రైతులను వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాశారు. తడుగు లేకుండా ధాన్యం కొనుగోళ్లను తక్షణమే అన్ని జిల్లాల్లో ప్రారంభించాలని లేఖలో చంద్రబాబు డిమాండ్ చేశారు. వరి, అపరాలకు ఎకరా నికి రూ. 20 వేలు, వాణిజ్య, ఉద్యానవన పంటలకు ఎకరాకు రూ. 50 వేలు పరిహారం ఇవ్వాలని అన్నారు. నిబంధ నలు, అంక్షలు లేకుండా బీమా పరిహారాన్ని తక్షణ మే అందించాలని సూచించారు. కౌలు రైతులకు నేరుగా పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ధాన్యంలో తేమ శాతంతో సంబంధం లేకుండా మొత్తం పంటను కొనుగోలు చేయాలని అన్నారు.

సన్మానించిన కలెక్టర్

దోర్నకల్ డిసెంబర్ 15 (యదార్థవాది) : ప్రభుత్వం ప్రవేశపెట్టిన పల్లె ప్రగతి ప్రకృతి వనం గ్రామాల అభివృద్ధిలో భాగంగా గ్రామాన్ని అన్ని రంగాలు అభివృద్ధి చేస్తూ ఈజీఎస్ ద్వారా మరుగుదొడ్ల నిర్మాణం 100శాతం పూర్తిచేసి గ్రామస్తుల సహకారంతో గ్రంథాలయం వాటర్ ప్లాంట్ నిర్మాణం చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దిన సర్పంచ్ బానోత్ పాండు నాయక్‌ను కలెక్టర్ శశాంక శాలువాలతో సత్కరించారు, గురువారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో సత్కరించి ప్రశంస పత్రం అందించారు, మండలంలోని నూతనంగా ఏర్పడిన చాప్లా తండా గ్రామం మోడల్ గ్రామంగా మొదటి నుండి అవార్డులు అందుకుంటూ రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొంది మోడల్ విలేజ్ గా పర్యటించిన అడిషనల్ కలెక్టర్ అభిలాష్ అభినవ్ ప్రకటించి కలెక్టర్ ప్రశంస పత్రాన్ని అందజేశారు, చాపల తండా గ్రామంలో మంచి వనతులతో మోడల్ గ్రామపంచాయతీ కార్యాలయం క్రీడా మైదానం పల్లె ప్రగతి వనం వైకుంఠ ద్వామం మన ఊరు మన నర్సరీ డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పరిసరాల పరిశుభ్రత గుడుంబా అరికట్టటంలో 100 శాతం పూర్తిచేసి మోడల్ విలేజ్ గా తీర్చిదిద్దడంతో కలెక్టర్ శాంక శశాంక, అడిషనల్ కలెక్టర్ అభిలాష్ అభినవ్ సంతోషం వ్యక్తం చేశారు, కార్యక్రమంలో ఉప సర్పంచ్ ధారావత్ మోహన్,, పంచాయతీ కార్యదర్శి సంపత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

భారత రాష్ట్ర సమితి జాతీయ కార్యలయం ఢిల్లీలో భారత రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి కల్వకుంట్ల. చంద్రశేఖర్ రావు ని మర్యాద పూర్వకంగా కలిసిన సెన్సార్ బోర్డ్ మెంబర్ రామకృష్ణ గుప్తా.
– న్యూఢిల్లీ (యదార్థవాది)

మాస్టర్ ప్లాన్ పనుల పర్యవేక్షిస్తున్న
డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి

తిరుపతి, డిసెంబర్ 15 (యదార్థవాది) : తిరుపతి నగరంలోని సుబ్బలక్ష్మి సర్కిల్ నుండి చింతలచేను మీదుగా వెళ్తున్న మాస్టర్ ప్లాన్ రోడ్డులో జరగుతున్న పనులను పర్యవేక్షిస్తున్న డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి ఇందులో మాస్టర్ ప్లాన్ రోడ్ల పొలిటికల్ సమన్వయ కర్త చింతలచేను గోపి, కార్పొరేటర్లు అమర్నాథ్ రెడ్డి, మునిరామి రెడ్డి, టౌన్ బ్యాంకు చైర్మన్ కేతం జయచంద్ర రెడ్డి, గంగమ్మ గుడి బోర్డు సభ్యులు వెంకటేష్ రాయల్, నాయకులు చల్లా, ఉదయ్ వంశీ, పి కుమార్, మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.

సజావుగా సాగుతున్న దేహదారుఢ్య పరీక్షలు

భమ్మం,డిసెంబర్ 15 (యదార్థవాది) : పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో కొనసాగుతున్న సబ్- ఇన్స్‌పెక్టర్,కానిస్టేబుల్ పురుష అభ్యర్థుల దేహదారుఢ్య, సామర్థ్య పరీక్షలు ఏడవ రోజు ప్రశాంతంగా కొనసాగాయి. పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ పర్యవేక్షణలో గురువారం జరిగిన దేహధారుఢ్య పరీక్షలకు 1003 మంది హాజరు కాగా తుది పరీక్షలకు 613 అర్హత సాధించారు.గురువారం మొత్తం 1238 మంది అభ్యర్థులు హాజరుకావాల్సి ఉండగా 1003 మంది హాజరైయ్యారు. అభ్యర్థుల అనారోగ్య కారణాలను చూపుతూ వైద్య ధ్రువీకరణపత్రాలు సమర్పించిన అభ్యర్థులను వైద్యుల పరిశీలన అనంతరం సదరు అభ్యర్థులకు రిక్రూట్మెంట్ బోర్డు ఇతర తేదీల్లో హాజరయ్యేందుకు అనుమతించారు. తొలుత అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన, బయోమెట్రిక్, రిజిస్ట్రేషన్,రిస్ట్ బ్యాండ్ టాగింగ్, ఆర్ఎస్ఎస్ ఐడీ బిబ్ జాకెట్లను ధరింపజేశారు.ముందుగా 1600 మీటర్ల పరుగులో అర్హత సాధించిన అభ్యర్థులకు ఎత్తు కొలతలు,లాంగ్ జంప్, షాట్ పుట్ విభాగాల్లో పరీక్షలను నిర్వహించారు. ఉదయం ఎండ ప్రభావం వల్ల నిర్ణీత సమయంలో పరుగు పందెం పూర్తి చేయడం ఇబ్బంది గా వుంటుందనే అభిప్రాయంతో అభ్యర్థులు తెల్లవారుజామునే ఈవెంట్స్‌లో పాల్గునేందుకు ఉత్సాహం చూపుతున్నారు. అభ్యర్థులు నిర్ణీత సమయానికి ముందే వచ్చి క్యూలైన్లో టోకెన్ తీసుకొని పరుగు పందెం పాల్గుని లక్ష్యం వైపు ముందడుగు వేస్తున్నారు.

గణితంలో ప్రతిభ చాటిన విద్యార్థులు

పినపాకడ, డిసెంబర్ 15 (యదార్థవాది) : పినపాక మండల స్థాయి గణిత పోరం టాలెంట్ టెస్ట్ ఈ. బయ్యరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించారు. ఈ పోటీల్లో కే రాహిత్య ప్రథమ బహుమతి సాధించగా, ద్వితియ బహుమతి ప్రియదర్శిని, దివ్య శ్రీ గెలుచుకున్నారు. గణిత శాస్త్రంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఈ రోజు హన్మకొండ జిల్లాకు చేరుకోగా ఆర్ట్స్, సైన్స్ కాలేజీ ఆడిటోరియంలో బీసీ విద్యార్తి, యువజన పోరు యాత్ర సభ బీసీ విద్యార్థి సంఘం కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జ్ అరేగంటి నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వచ్చిన బీసీ సంక్షేమ సంఘం జాతీ య అధ్యక్షులు జాజుల శ్రీని వాస్ గౌడ్ మాట్లాడుతూ జనాభాలో 60 శాతం ఉన్న బీసీల పైన పాలకుల వివక్ష విడనాడాలని, రాష్ట్రంలో ప్రవేట్ యూనివర్సిటీలు అనుమ తించి విద్యను వ్యాపారం చేశారని, ప్రైవేట్ యూనివర్సి టీలను ఈ రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయ కపోతే 2023లో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ లంతా ఓటు ఆయుధంగా చేసుకొని ఈ ప్రభుత్వానికి బుద్ధి చెబుతామని అన్నారు. విద్యార్థుల బలిదానాలతో సిద్ధించిన తెలంగాణలో ఫీజు రియంబర్మెంట్ కోసం రోడ్డెక్కి పోరాడాల్సిన పరిస్థితి రావడం దారుణం అని అన్నారు. ఎమ్మెల్యేలు మంత్రులు, ముఖ్యమంత్రుల జీతాలు పెంచుకుంటున్నారే తప్ప హాస్టల్ గురుకులల్లో విద్యార్థులు స్కాలర్షిప్లు ఎందుకు పెంచడం లేద ని ప్రశ్నించారు. అన్ని వర్గాల ప్రజలు చైతన్యవంతం చేసి అధికారం వైపు నడిపించాలన్నదే బీసీ సంక్షేమ సంఘం లక్ష్యం అని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ మేరకు విద్యార్థులుఅన్ని వర్గాల ప్రజలు చైతన్యవంతులు కా వాలని, ఇంకా ఓటు బ్యాంకుగా మి గులుతారో అధికారం చేపడతారో ఆలోచించుకోవాలని కోరారు. బీసీ, ఎస్సీఎస్టీ మైనారిటీలు అధికారం చేపట్టడానికి పనికిరార అని ఆయన ప్రశ్నించారు.బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బైరి రవి కిష్ణ మాట్లాడుతూ జనాభాలు 60 శాతం ఉన్న బీసీలకు జనాభాతమా షా ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉ మ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్, బీసీ విద్యావం తుల వేదిక ఉమ్మడి జిల్లా కన్వీనర్ డాక్టర్ చిర్ర రాజు గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి తాళ్ల సంప త్ కుమార్, బీసీ విద్యార్థి సంఘం యువజన సంఘం రాష్ట్ర నాయ కులు, తాటికొండ విక్రమ్, కనకాల శ్యామ్, సబ్బు అనిల్ కుమార్, దాడి రమేష్ రాసూరి రాజేష్, బీసీ సంక్షే మ సంఘం జిల్లా నాయకులు కాస గాని అశోక్, చిర్ర సుమన్, ఒడితల రాము, రమేష్, మధు, జ్ఞాని, జితేం దర్, బోను, అనిల్రాజు తదిత రులు పాల్గొన్నారు.

లోడి సంస్థ సేవలు అమోఘం

బిషప్ ఉడుమలబాల యంసాని శ్రీనివాస్

వరంగల్ డిసెంబర్ 15 (యదార్థవాది) లోడి సంస్థ సేవలు అమోఘం బిషప్ ఉడుమల బాల అన్నారు. వరంగల్లోడి సాంఘిక సేవ సంస్థ ఆధ్వర్యంలో ఫాతిమనగర్లోని సంస్థ కార్యాలయం ఆవరణలో ప్రపంచ ఎయిడ్స్ దినం, ప్రపంచ దివ్యంగుల దినం క్రిస్ మస్ ను పుర స్కరించుకొని "మినీ క్రీస్తు జయంతి" వేడుకలు నిర్వ హించడం జరిగింది. ఇందులో దివ్యంగులైన పిల్లలు హెచ్ ఐవి. తో జీవిస్తున్న పిల్లలు అనాధ పిల్లలు 600 మంది పాల్గొన్నారు.ఈ కార్యక్ర మం లో ముఖ్య అతిధిడాక్టర్ ఉడుమల బాల బిషప్ వరంగల్ పాల్గొని మాట్లాడుతు లోడి సాంఘిక సేవసంస్థ అనేకరకాలసేవ కార్యక్రమలు నిర్వహిస్తుందని, వరద బాధితులకు, మహిళా చైతన్యం, సుస్థిర వ్యవసాయం, కరోనా సమయంలో అత్యవసర సహాయ కార్యక్రమలు చేసారు,ఈ మినీ క్రిస్తు జయంతి వేడుకలు మీ అందరి జీవితంలో ఒక నూతన ఉత్సహాన్ని నింపాలని, మానవ సేవ యే మాధవ సేవగా ది వ్యంగుల కోసం పనిచేస్తున్న సిస్టర్స్ సేవలు ప్రశాంశించారు. ఈ కార్యక్ర మం లో సేవ్ ది ఫ్యామిలీ ప్రాజెక్ట్ కేరళ వారి సహకారం తో ఆ సంస్థ హెచ్. ఆర్. మేనేజర్ ఫాదర్ అంథోని పాల్గొని 500 మందికి వాటర్ ఫిల్టర్స్ అందచేశారు. ప్రోగ్రామ్ మేనే జర్ శిబిన్ అంథోని పర్యవేక్షిం చారు. లోడిసంస్థ డైరెక్టర్ ఫాదర్ డి. విజయ పౌల్ గారు మాట్లాడుతూ ఈ మినీ క్రిస్ మస్ వేడుకలు అనవ యితీ గా ప్రతి సంవత్సరం చేస్తు న్నట్లు, ముందు ముందు కూడా ఇంకా సేవ కార్యక్రమంలు విశ్రుత పరుస్తామని వివరించారు. ఈ సంద ర్భంగా ఫాదర్ విజయ పౌల్ ఈ కార్యక్రమం లో 150 మంది హెచ్. ఐ. వి తో జీవిస్తున్న పిల్ల లకు పౌష్టి కహారం పంపిణీ చేయడం జరిగిం ది.పిల్లల సంస్కృతిక కార్యక్రమంలు అందరి నీ ఆకట్టు కున్నాయి.ఇంకా ఈ కార్యక్రమం లో అతిధులు సిడ బ్ల్యూ. సి.చైర్ పర్సన్ వసుధ మెంబెర్ సుధాకర్ ఎక్స్ చైర్ పర్సన్ యం. పరశురాములు ,లోడి సంస కోఆర్డినేటర్లు %రా%. వీరబాబు, బి.అర్లా రెడ్డి,కె. నాగేశ్వరావు,యం. బాల శౌరి, టి. జయకిరణ్, కె. సురేష్,పి. శౌరి రెడ్డి, సతీష్ రెడ్డి,డి. సమ్యూల్,సిస్టర్ ధనియా,సిస్టర్ ఎల్సమ్మ జి. జోష్ణ లు తదితరులు పాల్గొన్నారు.

విస్తృతంగా హిందూ ధర్మ ప్రచారం

- నైమిశారణ్యంలో విశ్వశాంతి హెూమం, భాగవత సప్తాహం
- టిటిడి జెఈఓ సదా భార్గవి

తిరుపతి, డిసెంబర్ 15 (యదార్థవాది) : ప్రపంచ ప్రఖ్యాత హిందూ ధార్మిక సంస్థ అయిన తిరుపుల తిరుపతి దేవస్థానములు సనాతన హిందూ ధర్మ ప్రచారాన్ని విస్తృతంగా చేపడుతోందని టిటిడి జెఈఓ సదా భార్గవి అన్నారు. ఉత్తరప్రదేశ్ సమీపంలోని నైమిశారణ్యంలో జరుగుతున్న విశ్వశాంతి హెూమం, భాగవత సప్తాహంలో గురువారం జెఈఓ పాల్గొన్నారు. దాదాపు 2000 మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెఈవో మాట్లాడుతూ టిటిడి ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డి, ఈఓ ఎవి ధర్మారెడ్డి పర్యవేక్షణలో టిటిడి నిర్వహిస్తున్న ధర్మప్రచార కార్యక్రమాలకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తుల నుండి ప్రశంసలు అందుతున్నాయని చెప్పారు. భక్తి, ఉత్సాహంతో ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్న దక్షిణాది రాష్ట్రాల మహిళలను ఆమె అభినందించారు. 2008 నుండి ఈ విశిష్టమైన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు దాససాహిత్య ప్రాజెక్టును జెఇఓ అభినందించారు. శ్రీ వేంకటేశ్వరుని ఆశీస్సులతో టిటిడిలోని ధార్మిక ప్రాజెక్టులకు సారథ్యం వహించడం తన అదృష్టమన్నారు.

భవిష్యత్తులో మరిన్ని విశిష్టమైన కార్యక్రమాలతో శ్రీవారి వైభవాన్ని దేశం నలుమూలల వ్యాప్తి చేస్తామని చెప్పారు. దాస సాహిత్య ప్రాజెక్టు ప్రత్యేకాధికారి ఆనంద తీర్థాచార్యులు మాట్లాడుతూ నైమిశారణ్యం వేదాలు, పురాణాలు, హిందూ సనాతన ధర్మానికి నిలయమన్నారు. డిసెంబరు 9న ప్రారంభమైన భాగవత సప్తాహం డిసెంబర్ 16న ముగుస్తుందని తెలిపారు.

ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ

గుర్రంపోడ్, డిసెంబర్ 15 (యదార్థవాది) : గీతా విద్యాలయం ప్రిన్సిపాల్ పోలోజు నరసింహా చారి జన్మదినం సందర్భంగా జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం చందూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నరసింహా చారి చేతుల మీదుగా రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ జిల్లా ఉపాధ్యక్షురాలు కంబాల శివలీల మాట్లాడుతూ సమాజంలోని ప్రజలందరూ తమ ముఖ్యమైన(పెళ్లిరోజు, పుట్టినరోజు, తదితర) కార్యక్రమాల సందర్భంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తే బాగుంటుందని,ఇలాంటి కార్యక్రమాలు చేయడం ద్వారా సమాజంలోని అణగారిన వర్గాలకు చేయూతనిచ్చిన వారవుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో డా: రియాజ్,నర్సింగ్ మధు,ఫయాజ్, శంకర్,ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియంత్రణ బాగుంటే..
నగరం అభివృద్ధి సాధిస్తుంది

వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి. రంగనాథ్

వరంగల్, డిసెంబర్ 15 (యదార్థవాది) : వరంగల్ నగరంలో ట్రాఫిక్ నియం త్రణ బాగుంటే నగరం అభివృద్ధి సాధించడంతో పాటు, పెట్టుబడులు పెట్టెందుకు పారిశ్రామిక వేత్తలు ముందుకు వస్తారని వరంగల్ పోలీ స్ కమిషనర్ ఏ.వి. రంగనాథ్ తెలి పారు. వరంగ ల్ పోలీస్ కమిషనర్ గురువారం ట్రాఫిక్ అధికారులతో కమిష నరేట్ కార్యాలయములో ప్రత్యేక సమావే శాన్ని నిర్వహిం చారుఈ సమావే శంలో ముందుగా ట్రి సిటీ పరిధిలో ట్రాఫిక్ సిగ్నల్స్ వాటి పనితీరు ప్రధా న జంక్షన్లతో పాటు ట్రాఫిక్ సిబ్బంది. పనితీరుపై పవర్పాయింట్ ప్రజంటే షన్ ద్వారా ట్రాఫిక్ ఏసిపి మధుసూ ధన్ పోలీస్ కమిషనర్ కు వివరించా రు అనంత రం పోలీస్ కమిషనర్ ట్రె సిటీ పరిధిలో ట్రాఫిక్ నియంత్ర ణకు తీసు కుంటున్న చర్యలను సంబంధిత ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ట్రాఫిక్ క్రమబద్ధీకరణతో పాటు, ట్రాఫిక్ అధికారులు నిర్వర్తిం చాల్సించిన విధులు పలు సూచన లు చేసారు. ఇందులో ముఖ్యంగా అనవరస చాలన్లు విధించడం తగ్గిస్తూనే ట్రాఫిక్ నిబంధనలను అతిక్ర మిస్తే జరిమానాలు విధించాలని కేవ లం ద్విచక్ర వాహనదారులపై దృష్టి సారించకుండా కార్లతో పాటు ఇతర వాహనాలపై ట్రాఫిక్ అధికారులు దృష్టి పెట్టాలని, త్వరలో స్టాప్ లైన్లు జీబ్రా లైన్లను ఏర్పాటు చే యబడుతుందని, రాబోవు జనవరి మొదటి తారీకు నుండి స్టాప్ లాన్లు దాటి ముందుకు వస్తే జరిమానాలు విధించాలని, అలాగే ప్రతి కూడళ్ళ లోను ఫ్రీ లెఫ్ట్ ఏర్పాటు చేయాలని ఫ్రీ టెస్ట్ నిబంధనను అతిక్రమిస్తే జరి మానా తప్పదని, ముఖ్యంగా అధి కారులు సమన్యను అధ్యయానం. చేసి పరిష్కార మార్గాన్ని వెతకాలని, అలాగే జంక్షన్లల్లో ఆటోలు నిలిపి వేయకుండా తగు చర్యలు తీసుకో వడంతో పాటు ఆటో డ్రైవర్ల అడ్డాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని, వాహన పార్కింగ్ కోసం ప్రధాన రోడ్డు మార్గాల్లో మార్జిన్ లైన్లను గీయించి మార్జిన్ లైనులోనే వా హనాలు పార్కింగ్ చేసే విధంగా త గు ప్రచారం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ట్రాఫి క్ ఇంచార్జ్ అదనపు డిసిపి పుషా రెడ్డి, ట్రాఫిక్ ఎసిపి మధుసూధన్, వరంగల్, హనుమకొండ, కాజీపేట ట్రాఫిక్ ఇన్సెస్పెక్టర్లు బాబులాల్ రవికుమార్, రామకృష్ణ, ఆర్.ఐ శేకర్ బాబు, ఇతర ఇన్సెస్పెక్టర్లు. కరుణాకర్, విజయ్ కుమార్, ఎస్.ఐ ఆర్.ఎస్.ఐలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వర్గంలోకి... ఎమ్మెల్సీ వర్గీయులు

తాండూరు డిసెంబర్ 15 (యదార్థవాది) : ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి తాండూరు నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి పనులను చూసి బషీరాబాద్ మండల పరిధిలోని మంతటి గ్రామంలోని ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి వర్గీయులు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మంతటి కృష్ణ, జెడి నరసింహ, మాజీ ఎంపిటిసి శేఖర్, మాజీ ఎంపిటిసి మహేందర్, ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డితోపాటు 40మంది కార్యకర్తలు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి వర్గంలో చేరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ వెంకటరాంరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాము నాయక్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాజురెడ్డి, మంతటి గ్రామ సర్పంచ్ దశరథ్, ఉప సర్పంచ్ పరుశురాం, తదితర బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అమరజీవికి కలెక్టర్ నివాళులు

శ్రీకాకుళం, డిసెంబర్ 15 (యదార్థవాది) : ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించి పొట్టి శ్రీరాములు అమరజీవిగా మనందరి మదిలో చిరస్థాయిగా మిగిలారని జిల్లా కలెక్టర్ కేశ్ లాఠకర్ కితాబిచ్చారు. గురువారం పొట్టి శ్రీరాములు 70వ వర్ధంతి సందర్భంగా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి కలెక్టర్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు విశేషకృషి చేసిన మహాపురుషుడు పొట్టి శ్రీరాములు అని అన్నారు. మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాల కోసం పనిచేసిన మహనీయుడు శ్రీరాములు అని తెలిపారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొన్న మహెూన్నతుడు అని, ఆమరణ నిరాహారదీక్ష చేసి ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలు అర్పించిన ధీరోదాత్తుడు పొట్టి శ్రీరాములు అన్నారు. ఆయన పేరుతో జిల్లా ఉండటం ఆయన త్యాగాలకు గుర్తుగా నిలుస్తాయన్నారు. అటువంటి మహనీయుడుని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలసిన తరుణమిదని కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఎం.నవీన్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.రాజేశ్వరి, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపీ రాష్ట్ర ఖేల్ కన్వీనర్‌గా ఏర్రగోళ్ళ

వరంగల్, డిసెంబర్ 15 (యదార్థవాది) : జగిత్యాలలో జరుగుతున్న అఖిల్ భారతీయ విద్యార్థి పరిషత్ 41వ తెలంగాణ రాష్ట్ర మహాసభలలో తెలంగాణ రాష్ట్ర ఖేల్ కన్వీనర్ గా ఏర్రగోళ్ల చత్రపతి శివాజీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు నక్క జానారెడ్డి ద్వారా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా చత్రపతి శివాజీ మాట్లాడుతూ తనపై నమ్మకంతో వివిధ క్రీడల్లో రాణిస్తున్న నాకు ఈ అవకాశం ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని తెలంగాణ రాష్ట్రంలో క్రీడలకు ప్రాధాన్యత లేదని తప్పకుండా తెలంగాణ రాష్ట్రంలో ఒలంపిక్స్ అంతర్జాతీయ క్రీడలకు అర్హత కలిగిన విద్యార్థులను వెతికి తీయడంలో తప్పకుండా కృషి చేస్తానని అఖిల్ భారతీయ విద్యార్థి పరిషత్ పేరును అంతర్జాతీయంగా క్రీడల ద్వారా తీసుకెళ్తానని తెలియజేశారు.

వనపర్తి, డిసెంబర్ 15 (యదార్థవాది) : వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన మార్కెట్ చైర్మన్ రమేష్ గౌడ్ రాష్ట్ర శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ కలిసి శాలువాతో సన్మానం చేసి బొకేదో కృతజ్ఞతలు తెలియజేశారు మార్కెట్ చైర్మన్‌గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ అహర్నిశలు వ్యవసాయ అభివృద్ధికి రైతుల సంక్షేమం కోసం మంత్రి సూచనలు పాటిస్తూ ముందుకు వెళ్తారని తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ మాజీ కౌన్సిలర్ మూలం తిరుమల్ ఆవుల రమేష్ డైరెక్టర్లు పరంజ్యోతి సూర్యవంశం గిరి చీర్ల శ్రీనివాసులు లతీఫ్ బందారు నంద బాలకృష్ణ కురుమూర్తి యాదవ్ శరవంద తదితరులు పాల్గొన్నారు.

చోరీ కేసును ఛేదించిన పోలీసులు

అంబర్ పేట్, డిసెంబర్ 15 (యదార్థవాది) బాగ్ అంబర్ పేట్ బుర్జుగల్లీ హనుమాన్ దేవాలయంలో జరిగిన చోరీ కేసును అంబర్ పేట్ పోలీసులు 24 గంటల్లో ఛేదించారు. గురువారం పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ దీనికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. పాత నేరస్తురాలు గద్దం లక్ష్మి అలియాస్ చెంచులక్ష్మి దేవాలయంలో చోరీకి పాల్పడినట్లు ఆయన తెలిపారు. సిసి కెమెరాల ఆధారంగా దొంగతనం జరిగిన తీరును బట్టి చెంచులక్ష్మిని అరెస్ట్ చేసి, ఆమె వద్ద నుంచి దాదాపు లక్ష రూపాయల సొత్తును రికవరీ చేసినట్లు డి.ఐ తెలిపారు. చెంచులక్ష్మి పై 200 పైగా కేసులు ఉన్నాయని, ఐదు నెలల క్రితమే జైల్లో నుండి బయటకు వచ్చి తిరిగి దొంగతనానికి పాల్పడిందని తెలిపారు. నిందితురాలిని కోర్టుకు రిమాండ్ చేసినట్టు డిఐ తెలిపారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

పాలకుర్తి, డిసెంబర్ 15 (యదార్థవాది) జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బాధితులకు పంపిణీ చేశారు, సుమారు 25 మంది లబ్ధిదారులకు 10 లక్షల నలభై వేల రూపాయల చెక్కులను పంపిణీ చేసిన అనంతరం మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ మంచి మనసుతో ఎంతోమంది బాధితులను సిఎంఆర్ ఫండ్ ద్వారా బాధితులను ఆదుకున్నారాని అన్నారు, ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా జడ్పి ఫ్లోర్ లీడర్ పుస్కూరి. శ్రీనివాసరావు, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు పసునూరి.నవీన్ కుమార్, ఇతర గ్రామ పార్టీ అధ్యక్షులు సర్పంచ్ లు టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్

దోర్నకల్, డిసెంబర్ 15 (యదార్థవాది) : విద్యార్థుల ప్రతిభను గుర్తించి బహుమతులు అందజేసిన నిర్వాహకులు. గురువారం మున్సిపల్ కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ లో ప్రతిభ కలిగిన పదవ తరగతి తెలుగు ఇంగ్లీష్ మీడియం మండల స్థాయి విద్యార్థిని విద్యార్థులకు శ్రీనివాస రామానుజన్ జయంతి, గణిత గణిత దినోత్సవ సందర్భంగా మండల స్థాయి గణిత టాలెంట్ లో తొడలగూడెం హై స్కూల్ ములకలపల్లి హై స్కూల్ చిలుకోడు హై స్కూల్ పెరుమాళ్ళ సంకీస హై స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. గెలుపొందిన జిల్లా పరిషత్ హై స్కూల్ దోర్నకల్, మోడల్ స్కూల్ చిలుకోడు, కస్తూరిబా పాఠశాలల పదోతరగతి తెలుగు ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు గెలుపొందారు, టాలెంట్ టెస్ట్ లో టెస్ట్ ఇంగ్లీష్ మీడియం మొదటి స్థానంలో కె. సౌజన్య మోడల్ స్కూల్, రెండవ స్థానంలో డి. అరుణ్, మూడో స్థానంలో బి.నవీన్, పదో తరగతి తెలుగు మీడియంలో మొదటి స్థానం పి సాయి చరణ్ రెండవ స్థానం బి అంజలి, మూడవ స్థానం ఎం.అంజలి గెలుపొందారు, గెలుపొందిన విజేతలకు బహుమతి దాతలు కే నరేష్ కమల ఎంటర్ప్రైజెస్ బహుమతులు అందజేశారు, ఈ కార్యక్రమాలో మండల గణిత నిర్వాహకులు టి రామకృష్ణ, వెంపటి సీతారాములు, గణిత ఉపాధ్యాయులు టి వెంకటరామయ్య, ఆర్ ప్రసాద్, వి సురేష్ బాబు ఎస్కే అమీనా సిహెచ్ స్వాతి ఎం రఫీ గోవర్ధన్, ఎం సాత్విక్ పాల్గొన్నారు.

చేయనున్న బస్తీ దవఖనా పనులను, డివిజన్ కార్పొరేటర్ క్యాసం రాజ్యలక్ష్మితో కలిసి ప్రారంభించారు. అనంతరం వినాయక నగర్ లో కొనసాగుతున్న సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే హన్మంత రావు, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి పనులలో నాణ్యత పాటించాలని సూచించారు. మల్కాజిగిరి నియోజక వర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శ వంతంగా తీర్చిదిద్దుతానని చెప్పారు. దీనికి ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈఈ లక్ష్మణ్, డీఈ లౌక్య, ఏఈ సత్యలక్ష్మి, నాయకులు గుండా నిరంజన్, డివిజన్ అధ్యక్షుడు ఓం ప్రకాష్, ఫరీద్,బాలకృష్ణ గుప్త, కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.

తడి, పొడి చెత్తలను వేరు చేసి..

స్వచ్ఛ ఆటో టిప్పర్లకు అందచేయాలి

డీఈ జె.యస్.మాధవి

మల్కాజిగిరి, డిసెంబర్ 15 (యదార్థవాది) ఇళ్ళలోని తడి, పొడి చెత్తలను వేరు చేసి, స్వచ్ఛ ఆటో టిప్పర్లకు అందచేయాలని మల్కాజిగిరి సర్కిల్ పారిశుద్ధ్య విభాగం డిప్యూటి ఇంజనీర్ జె.యస్.మాధవి కోరారు. మల్కాజిగిరి సర్కిల్ ఆధ్వర్యంలో గురువారం తడి, పొడి చెత్తల వేరు చేయుట గురించి మౌలాలి డివిజన్ పరిధిలోని ఆర్.కె.హెచ్ కాలనీలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తడి, పొడి చెత్తలను వేరు చేసి స్వచ్ఛ ఆటో టిప్పర్లకు అందచేసి పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలని కోరారు. రోడ్లపై చెత్తవేస్తే అట్టి వారిని గుర్తించి వారికి రు.1000 రూపాయల జరిమానా విధిస్తామని హెచ్చరించారు. అలాగే వ్యాపార సముదాయముల వారు వారి వారి షాపుల నందు తడి, పొడి చెత్త వేరు చేసి డబ్బాలు (బిన్స్) ఏర్పాటు చేసుకోవలసినదిగా సూచించారు. వ్యాపార సముదాయముల వారు. తమ షాపుల ముందు వారే శుభ్రం చేసుకొని పరిసరాలను శుభ్రంగా ఉంచి స్వచ్ఛ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఇంటి యందు యర్వల గుంట ఉండిన అచ్చోటే తడి వ్యర్థాలను కంపోస్ట్ చేయుట ద్వార యర్వులు తయారు చేసి మొక్కలకు అందిచవచ్చునని చెప్పారు. స్వచ్ఛ అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య విభాగం ఇ.యస్ వీణ, శానిటరీ సూపర్వైజర్ నాగరాజు పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో పుష్కలంగా నీటి వనరులు

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి, డిసెంబర్ 15 (యదార్థవాది) జిల్లాలో నీటి వనరులు పుష్కలంగా ఉన్నాయని, రాష్ట్రంలోనే వనపర్తి జిల్లా భూగర్భ జల లభ్యతలో మొదటి స్థానంలో నిలిచిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సూచించారు. గురువారం వనపర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్ అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి జిల్లా నీటిపారుదల, వ్యవసాయ రంగాల అభివృద్ధిలో చాలా ముందంజలో ఉందని, గత రెండు వానాకాలం సీజన్ లలో వర్షపాతం అధికంగా ఉన్నదని ఆయన అన్నారు. పాలమూరు రంగారెడ్డి లెఫ్ట్ కెనాల్ -2, 3 క్రింద 52 వేల ఎకరాల ఆయకట్టు సాగు చేస్తున్నట్లు ఆయన సూచించారు. అలంపూర్ నియోజకవర్గంలో రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతున్నదని ఆయన వివరించారు. గోపాల్ పేట, ఘనపూర్ లలో 37 కిలో మీటర్ల మేర నీటి వనరులు వున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మైనర్ ఇరిగేషన్ అడ్వైజర్ విజయ్ ప్రకాష్, చీఫ్ ఇంజనీర్లు (సి.ఈ) హమీద్ ఖాన్, రఘునాథ్ రావు, యస్. ఈ. టి.సత్యశిల రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈ.ఈ) మధుసూదన్, అధికారులు, నీటి పారుదల శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

డ్రం సీడర్ పై అవగాహన

క్షేత్రస్థాయిలో ప్రదర్శన.. రైతులకు అవగాహన

కరీంనగర్ రూరల్, డిసెంబర్ 15 (యదార్థవాది) : కరీంనగర్ రూరల్ మండలం దుర్షేడ్ రైతు వేదికలో జిల్లా స్థాయిలో ఎంపికైన 34 గ్రామాల సర్పంచ్, పంచాయతీ సెక్రటరీలతో పాటు వ్యవసాయ విస్తరణ అధికారులకు సంయుక్తంగా డ్రమ్ సీడర్ పై అవగాహనతో పాటు క్షేత్ర ప్రదర్శన కార్యక్రమాన్ని గురువారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ మాట్లాడుతూ ఎంపికైన 34 గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ సెక్రటరీలు వ్యవసాయ విస్తరణ అధికారుల సహాయంతో రైతులకు యాసంగిలో ఎక్కువ విస్తీర్ణంలో సాగు కి ప్రోత్సాహించాలని కొరారు. జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య మాట్లాడుతూ రో కి 250 రూపాయల చొప్పున ప్రతి రైతు దగ్గర తీసుకున్న నగదు గ్రామ పంచాయతీ ఖాతాలో జమ చేసి, సంవత్సరం తర్వాత మిగిలిన వాటిలో 20 శాతం వ్యవసాయ శాఖ పనులకోసం, మిగిలిన 80శాతం గ్రామ పంచాయతీ పనులకోసం వినియోగించుకోవచ్చని తెలిపారు. వ్యవసాయ పరిశోధనా స్థానం, చింతకుంట ప్రధాన శాస్త్రవేత్త మంజులత మాట్లాడుతూ బురద పదనులో విత్తుకొనే డ్రం సీడర్ లో ప్రధాన సమస్య అయిన కలుపు నివారణ కోసం మొదటి 3 నుండి 5 రోజులలో 15 నుండి 20 రోజులలో చల్లవలసిన మందుల గురించి వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో పైలట్ ప్రాజెక్ట్ కింద ఈ గ్రామాలను పరిశీలించడానికి స్టీవెన్ మరియు తనబృందం క్షేత్ర ప్రదర్శనలో డ్రం సీడర్ పని తీరు ప్రయోగాత్మకంగా వాడి చూపించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శ్రీమతి గాజుల వెంకటమ్మ, సింగిల్ విండో చైర్మన్ గోనె నర్సయ్య, దాట్ సెంటర్ శాస్త్రవేత్తలు మధన్ మోహన్ రెడ్డి, రాజేంద్ర ప్రసాద్, ఏ.డీ.ఏ.లు అంజనీ, సునీత, శ్రీనివాస్, రామారావు, ఏవో (టెక్నికల్) కృష్ణ, స్వప్న, ఎమ్.ఏ.వో.సత్యం, ఏ.ఈ.వో ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో కరువును శాశ్వతంగా తరిమేశాం

- **జిల్లాలో పూర్తిస్థాయిలో వ్యవసాయ సాగు అభివృద్ధి**
- **వ్యవసాయ ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు సన్నాహాలు**

వనపర్తి, డిసెంబర్ 15 (యదార్థవాది) చెక్ డ్యాముల ఏర్పాటు ద్వారా జల వనరులు పుష్కలంగా ఉన్నాయని, జిల్లాలో పూర్తిస్థాయిలో వ్యవసాయ సాగు అభివృద్ధి చెందుతున్నదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సూచించారు. గురువారం వనపర్తి జిల్లాలోని పడమటి తండా,చీమనగుంటపల్లి, కర్నే తండా,సల్కలాపురం, అప్ప రెడ్డిపల్లి, వెంకటం పల్లి,చిలుకతోని పల్లి,వెల్టూరు చెక్ డ్యాములను, బుద్ధారం పెద్ద చెరువు రిజర్వాయర్ ను, వీరాంజనేయ లిఫ్ట్ ఇరిగేషన్ను, గణప సముద్రం పునరుద్ధరణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి 11 చెక్ డ్యాములు మంజూరు చేయడం జరిగిందని, ఇందులో 9చెక్ డ్యాములు పూర్తి చేయడం జరిగిందని, రెండు పూర్తి కావలసి ఉన్నదని ఆయన అన్నారు. కాశీం నగర్, అనుబంధ తాండాలకు కృష్ణా జలాలను పైపులైన్ ద్వారా అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. కాశీంనగర్, రేమద్దుల, కిష్టాపూర్ గ్రామాలలో రిజర్వాయర్ కోసం ప్రతిపాదనలు పంపడం జరిగిందని ఆయన తెలిపారు.చెక్ డ్యాముల ద్వారా జిల్లాలోని కరువును శాశ్వతంగా దూరం చేయడం జరిగిందని, పుష్కలంగా పంటలు సాగు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ సంవత్సరం జిల్లాలో 98 వేల ఎకరాల్లో వరి సాగు చేయడం జరిగిందని, రాష్ట్రంలోనే వ్యవసాయ రంగంలో అగ్రగామిగా నిలుస్తున్నదని ఆయన అన్నారు. త్వరలో జిల్లాకు వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, ఆహార శుద్ధి పరిశ్రమలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏర్పాటుకు శ్రీరంగాపూర్, కానాయపల్లి, నాగరాల, కంభాళాపూర్ ప్రాంతాలలో స్థలాలను పరిశీలించడం జరిగిందని ఆయన వివరించారు. ఏర్పాటు చేసేందుకు 100 కు పైగా పారిశ్రామికవేత్తలు దరఖాస్తు చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు.బుద్ధారం, ఘనపూర్ చెక్ డ్యాముల పునరుద్ధరణకు రూ.47, రూ.45 కోట్లతో టెండర్లకు ప్రతిపాదనలు పంపటం జరిగిందని, అతి త్వరలో వాటిని పూర్తి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. గణప సముద్రం చిరస్థాయిగా నిలిచిపోతుందని ఆయన తెలిపారు. వలసలు జిల్లా నుండి రాష్ట్రంలోని వ్యవసాయ ఆధారిత సాగులో అగ్రగామిగా నిలుస్తున్నందుకు ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఇందుకు సహకరించిన నీటి పారుదల శాఖ అధికారులకు సిబ్బందికి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మైనర్ ఇరిగేషన్ అడ్వైజర్ విజయ్ ప్రకాష్, చీఫ్ ఇంజనీర్ హమీద్ ఖాన్, రఘునాథ్ రావు, ఈ ఈ. మధుసూదన్, నీటిపారుదల శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గోల్నాక, డిసెంబర్ 15 (యదార్థవాది) : పేదింటి ఆడబిడ్డల పెండ్లి తల్లిదండ్రులకు భారం కాకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్‌కు పథకాలను అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. హిమాయత్ నగర్ ఎమ్మార్వో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో 20 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే కాచిగూడ కార్పొరేటర్ ఉమారమేష్ యాదవ్‌తో కలిసి కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాల ద్వారా ఎంతోమంది నిరుపేదలు లబ్ధి పొందుతున్నారన్నారు. పేదింటి పెండ్లికి టిఆర్ఎస్ ప్రభుత్వం భరోసాగా నిలుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎమ్మార్వో రఘువిష్ణు, ఆర్ఐ విష్ణు, జూనియర్ అసిస్టెంట్ రాధా, కాచిగూడ డివిజన్ టిఆర్ఎస్ ప్రెసిడెంట్ భీష్మదేవ్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలి

కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష

కాప్రా, డిసెంబర్ 15 (యదార్థవాది) : ఏఎస్ రావునగర్ డివిజన్ పరిధిలో సుమారు వెయ్యి విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని గురువారం కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశంలో కాప్రా సర్కిల్ విద్యుత్ డిఈ రవీంద్ర ఏ ఈ ప్రత్యూష తోపాటు ఈఎస్ఎల్ ప్రాజెక్టు ఇంజనీర్ కరుణాకర్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిరీష సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ డివిజన్ పరిధిలో 15 హైమాస్, మినీ మాస్ విద్యుత్ దీపాల అవసరమన్నారు. అదే విధంగా డివిజన్ పరిధిలోని పద్మశాలి టౌన్ షిప్ సెంట్రల్ లైటింగ్ సిస్టం అమర్చాలని అధికారులకు సూచించారు.సెంట్రల్ లైటింగ్ సిస్టంతో పాటు మిగిలిన విద్యుత్ స్తంభాలకు లైట్లు బిగించాలని కోరారు. దీంతో పాటు శివారు ప్రాంతాలలో ఇట్లు కట్టుకొని నివసిస్తున్న చోట్ల అవసరమైన విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా డిఈ రవీంద్ర మాట్లాడుతూ ఇప్పటికే డివిజన్ పరిధిలో 200 విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశామని తెలిపారు. త్వరలో మరో రెండు నుంచి 300 విద్యుత్ దీపాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. మిగిలినవి దశల వారీగా ఏర్పాటు చేస్తామని అన్నారు. నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి ఆదేశాల మేరకు అన్ని డివిజన్ల వారీగా విద్యుత్ దీపాలపై సమీక్షలు జరుపుతూ సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

క్రిస్మస్ కు కేసీఆర్ కానుకల పంపిణీ

మల్కాజిగిరి, డిసెంబర్ 15 (యదార్థవాది) : అన్ని వర్గాలు వారి సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని నేరేడ్ మెట్ డివిజన్ కార్పొరేటర్ మీనా అన్నారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాలు మేరకు గురువారం నేరేడ్‌మెట్ డివిజన్ లోని భగత్ సింగ్ నగర్ చర్చిలో తెలంగాణ ప్రభుత్వం క్రిస్మస్ కానుకలను డివిజన్ కార్పొరేటర్ మీనా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అన్ని వర్గాల వారి పండుగ సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ కానుకగా పేదలకు దుస్తులు పంపిణీ చేస్తుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి సర్కిల్ వైస్ ప్రెసిడెంట్ ఉపేందర్ రెడ్డి, పాస్టర్ శ్యామ్,కరంచంద్, చెన్నారెడ్డి, మహేష్, శివ, మోహన్, రమేష్, రాజు, నవీన్, రమాదేవి, నవనీత తదితరులు పాల్గొన్నారు.

నంబర్ ప్లేట్ తప్పనిసరిగా ఉండాలి

నారాయణ పేట, డిసెంబర్ 15 (యదార్థవాది) : మరియు నారాయణపేట జిల్లా కేంద్రంలో సిఐ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు నెంబర్ ప్లేట్లు లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నెంబర్ ప్లేట్ లేని వాహనాలకు నెంబర్ ప్లేట్లు వేయించారు. ఈ సందర్భంగా సిఐ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ నెంబర్ ప్లేట్ లేని వాహనాలకు వెంటనే నెంబర్ ప్లేట్లు వేయించుకోవాలని తెలిపారు. చాలా మంది వాహనదారులు నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలను నడుపుతున్నారని నెంబర్ ప్లేట్ ఉన్న వాటికి మాస్కులతో కప్పి ఉంచి, నెంబర్ ప్లేట్లను వంచి నెంబర్లు కనిపియకుండా చేస్తున్నారని అలాంటి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రతి వాహన వాహనదారుడు తప్పకుండా నెంబర్ ప్లేట్లు వేయించుకోవాలని, లేనియెడల వాహనాలు దొంగతనాల గురి అయ్యే అవకాశం ఉందని అన్నారు.

తాండూరు డిసెంబర్ 15 (యదార్థవాది) పెద్దేముల్ మండల జడ్పిటిసి సభ్యులు ధారా సింగ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైనందున బషీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కలాల్ నర్సింలు గౌడ్, తదితర కాంగ్రెస్ నాయకులు జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సంఘం అధ్యక్షులు ఉత్తం చంద్ ఆధ్వర్యంలో ధారా సింగ్ కు పూలమాలలతో శాలువులతో ఘనంగా సన్మానించారు. ఒకరికి ఒకరు మిఠాయిలు పంచుకున్నారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధారాసింగ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని వివరించారు. సన్మానించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మణరావు, ఈశ్వర్, అల్తాఫ్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కెసిఆర్ కాలనీలో మున్సిపల్ చైర్మన్ పర్యటన

తూప్రాన్ డిసెంబర్ 15 (యదార్థవాది) తూప్రాన్ మున్సిపల్ పరిధిలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఉన్న పేదల పద్దకు వెళ్లి వారికి ఇంకేమైనా వసతులు కావలనా, త్రాగునీరు సమయానికి వస్తున్నాయా, వీధి లైట్లతో ఇబ్బంది ఉన్నదా అని అడిగి తెలుసుకున్నా చైర్మన్ బూంది రవీందర్ గౌడ్.. కెసిఆర్ కాలనీ చుట్టూ పచ్చదనం పెంపొందించే విధంగా చెట్ల పెంపకం, మౌలిక సదుపాయల కల్పన గురించి అధికారులతో కలిసి కెసిఆర్ కాలనీలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మోహన్, కౌన్సిలర్లు శ్రీశైలం గౌడ్, సత్యలింగం, మిషన్ భగీరత ఎ ఈ. ప్రవీణ్ కుమార్, నాయకులు నాగేందర్ రెడ్డి, బాబు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పెళ్లి వేడుకల్లో కెసిఆర్ సతీమణి

చిలుకానగర్, డిసెంబర్ 15 (యదార్థవాది): చిలుకానగర్ డివిజన్ రాఘవేంద్ర నగర్ కాలనీలో జరిగిన వివాహ వేడుకల్లో ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి కేసీఆర్ సతీమణి శోభారాణి రావడంతో పెళ్లి వేడుకల్లో ఉన్న ప్రజలు ఆనందాన్ని వ్యక్తపరిచారు. పెళ్లి వేడుకల్లో సీఎం సతీమణి శోభ అందరిని ఆప్యాయంగా పలకరించడంతో పెళ్ళంట సంబరాలు అంబరాన్నంటాయి. వేడుకలకు హాజరైన శోభని చిలుకా నగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వేడుకల ఏర్పాట్లపై శోభ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పేదలకు అందే కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు నిరుపేదలకు చేరుతున్నాయని ముఖ్యమంత్రి సతీమణి శోభ కార్పొరేటర్ ను అడిగారు. బారాసా లో మహిళలే ప్రధానమని చెప్పినట్లు గీత తెలిపారు. నిన్నటి వరకు జరిగిన బారాస జాతీయ కార్యాలయం, రాజశ్యామల యాగాలను ముఖ్యమంత్రి దంపతులు పాల్గొని వేడుకలను పూర్తి చేసుకుని హైదరాబాదుకు వచ్చి చిలుకా నగర్ లో జరిగిన పెళ్లి వేడుకలకు రావడం చాలా ఆనందకరమని తెలిపారు.

కేంద్రాల వైద్యులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గూడూరు, గార్ల మండల కేంద్రాలలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ ఆరోగ్య కేంద్రాల పనితీరు మెరుగు పరిచేందుకు వైద్య సేవలు మెరుగు పరచాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా కేంద్రంలోని వైద్యులను వారంలో రెండు రోజులపాటు పిల్లల ఆరోగ్యం దంత వైద్యంపై వైద్య సేవలు అందించే విధంగా గూడూరు గార్ల ఆసుపత్రులలో విధులు కేటాయించాలన్నారు. అదేవిధంగా పోస్టుమార్టం గది ఏర్పాటు చేసేందుకు స్థలాన్ని పరిశీలించాలన్నారు. ప్రతి ఆసుపత్రిలో రోగుల పరిశీలన తప్పనిసరిగా జరగాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కేంద్ర ఆస్పత్రి పర్యవేక్షకులు వెంకటరాములు ఆర్ ఎం ఓ వైదేహి గూడూరు ఆసుపత్రి పర్యవేక్షకులు వీరన్న గార్ల ఆసుపత్రి పర్యవేక్షకులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

కొల్లూరుకి త్వరలో పోలీస్ స్టేషన్

స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్

రామచంద్రాపురం డిసెంబర్ 15 (యదార్థవాది) శరవేగంగా అభివృద్ధి చెందిన తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మెరుగైన శాంతి భద్రతలను అందించాలన్న సమున్నత లక్ష్యంతో కొల్లూరు పరిధిలో నూతన పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం అంగీకరించిందని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం కొల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూరు 191 సర్వే నంబర్లు పోలీస్ స్టేషన్ ఏర్పాటు కోసం మున్సిపల్ రెవెన్యూ పోలీస్ శాఖ అధికారులతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రాజధానికి కూతవేటు దూరంలో ఉన్న తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో అంతర్జాతీయ స్థాయి ఐటి పరిశ్రమలతో పాటు ఆధునికతతో కూడి న గేటెడ్ కమ్యూనిటీలు ఏర్పాటు అవుతున్నాయని తెలిపారు.ఇందుకు అనుగుణంగా అంతర్జాతీయ స్థాయిలో కూడిన భద్రతను ఏర్పాటు చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం కొల్లూరు పరిధిలో పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు.అతి త్వరలో స్థలాన్ని ఎంపిక చేసి, స్టేషన్ ఏర్పాటు పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.పోలీస్ స్టేషన్ మంజూరు పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర ఐటీ మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్, ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు, హోం శాఖ మంత్రి మహమూద్ అలీ, మెదక్ పార్ల మెంట్ సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లలితా సోమిరెడ్డి,తహసిల్దార్ దశరత్ నాయక్, సర్కిల్ ఇన్స్పెక్టర్ సంజయ్,మాజీ ఎంపీటీసీ నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

వేగవంతంగా పారిశ్రామిక అభివృద్ధి

ఎమ్మెల్యే రేగా కాంతారావు

మణుగూరు డిసెంబర్ 15 (యదార్థవాది) పినపాక నియోజకవర్గం లోని మణుగూరు అశ్వాపురం బూర్గంపాడు మండలాల్లో పారిశ్రామిక అభివృద్ధి అత్యంత వేగవంతంగా జరుగుతుందని ఇందుకు ప్రధాన కారణం ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే రేగా కాంతారావు కృషి పట్టుదల ప్రధాన కారణమని మణుగూరు జడ్పిటిసి పోశం నరసింహారావు అన్నారు గురువారం పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అత్యంత వేగవంతంగా పారిశ్రామిక అభివృద్ధి జరుగుతున్న ఈ ప్రాంతంలో పాలిటెక్నిక్ కళాశాల మంజూరు కావడం సర్వత్ర హర్షనీయం అభినందనీయం అన్నారు. ఇందుకు ప్రధాన భూమిక పోషించిన ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే రేగా కాంతారావుకి పినపాక నియోజకవర్గం ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నిర్మించడం ద్వారా వేలాది మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడం చాలా సంతోషం అన్నారు. మణుగూరు కేంద్రంగా పాలిటెక్నిక్ కళాశాల మంజూరు కావడం భవిష్యత్తు పారిశ్రామిక విద్యపై ప్రత్యేక కేంద్రీకరణ ఉద్యోగ ఉపాధి అవకాశాలపై చాలా ప్రభావం చూపుతుందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో బి ఆర్ ఎస్ మండల పట్టణ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, ఎంపీపీ కారం విజయ కుమారి సొసైటీ అధ్యక్షులు కురి నాగేశ్వరరావు, రైతు సమన్వయ కమిటీ చైర్మన్ రామసాని వెంకట్ రెడ్డి, బి ఆర్ ఎస్ మండల పట్టణ ప్రధాన కార్యదర్శులు రామిడి రామిరెడ్డి, బొలిశెట్టి నవీన్, నాయకులు ఎడ్ల శ్రీనివాస్, తాతారమణ ఆవుల నరసింహారావు, వేముల లక్ష్మయ్య, కవిత, రమాదేవి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

జనవరి వద్దు ఉగాది ముద్దు

ధర్మ ప్రబోధనా సమితి ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం

గోకవరం డిసెంబర్ 15 (యదార్థవాది) సనాతన ధర్మ ప్రబోధనా సమితి ఆధ్వర్యంలో తిరుమలాయపాలెం గ్రామంలో "జనవరి వద్దు ఉగాది ముద్దు"అనే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు తోట సాయిబాబు మాట్లాడుతూ భారతీయుల జీవన విధానాన్ని భారతీయత అంటారని, కొంతకాలంగా భారతీయులపై విదేశీ ఆచార వ్యవహారాల ప్రభావంతో భారతీయులలో భారతీయత నశిస్తుందని,నశిస్తున్న భారతీయతను తిరిగి ఉద్ధరించుకోవాలంటే మనదైన స్వధర్మాచరణతోనే సాధ్యమని అన్నారు.కావున హిందువు లందరూ జనవరి 1వ తేదిని నూతన సంవత్సరంగా జరుపుకోవడం విడనాడాలని,డిసెంబర్ 31 రాత్రి హిందువుల ఇంటి వాకిళ్ళలో ముగ్గులు వేసుకోవడం మానివేయాలని,నూతన సంవత్సరంగా ఉగాదిని మాత్రమే జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నంశెట్టి మహేష్ చందం వెంకటేశ్వరరావు, గొల్లపల్లి చిట్టిబాబు, పిల్లంగోరు పాపారావు,చాగంటి సత్యనారాయణ,సియాద్రి సత్యనారాయణ,కాంద్రేగుల కుమార్,కొప్పాక భాగ్యరాజు తదితరులు పాల్గొన్నారు.

బోడుప్పల్ కాలనీలకు... బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించండి

ప్రజలకు అనేక ఇబ్బందులు పడుతున్నారు

ఐదవ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి ఆవేదన

బోడుప్పల్ డిసెంబర్ 15 (యదార్థవాది) బోడుప్పల్ మున్సిపాలిటీలోని వివిధ కాలనీలకు గతంలో ఉదయం సాయంత్రం కాలనీలలో బస్సు రావడం జరిగింది. ఈ మధ్యకాలంలోనే బస్సులు తొలగించడంతో ప్రజలు రోజువారి కూలీలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఐదవ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి ఆవేదన వ్యక్తపరిచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యతరగతి కుటుంబాలు ఉండడంతో, హైదరాబాద్, సికింద్రాబాద్, వెళ్లి జీవనం గడుపుకోవడానికి డ్యూటీలు చేసుకుని తిరిగి రావడానికి, ఉప్పల్ డిపో దగ్గర వెళ్లి బస్సు ఎక్కడం దిగడం ప్రజలకు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. భీమ్ రెడ్డి నగర్, ఐ.ఐ.సి.టి. కాలనీ,ఎన్.ఐ.ఎన్. కాలనీలకు బస్సు సర్వీసులు పునః ప్రారంభించాలని, ఉప్పల్ బస్ డిపో మేనేజర్ మురళీధర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ,ఐదవ డివిజన్ బిఆర్ఎస్, పార్టీ ప్రెసిడెంట్ పబ్బు సత్య నారాయణ గంగాధర్ , డి. జంగారెడ్డి,డీజే , తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీకి ఎంపిక

గోకవరం డిసెంబర్ 15 (యదార్థవాది) ఇటీవల పెద్దాపురపు పాడు జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్టీఎఫ్) ఆధ్వర్యంలో జిల్లాస్థాయిలో జరిగిన త్రోబాల్ విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కోలా మోహన మంజూష రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కాబడినది.ఈ సందర్భంగా పాఠశాల లో ఏర్పాటు చేసిన అభినందన సభలో ప్రధానోపాధ్యాయులుసీహెచ్ ఉషారాణి,పాఠశాల చైర్మన్ పీ చిన్ని, పాఠశాల సిబ్బంది పాల్గొని అభినందనలు తెలిపారు. పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయులు సాత్మబోయిన వెంకట జగదీష్ శిక్షణలో ఈ విద్యార్థినీ ఆటల పోటీలలో పాల్గొనడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

త్వరలో పంచాయతీ భవన నిర్మాణం పూర్తి

నత్తి మల్లేష్ ముదిరాజ్

మనోహరాబాద్, డిసెంబర్ 15 (యదార్థవాది) కాళ్ళకల్ గ్రామంలో నూతనంగా నిర్మింస్తున్న గ్రామ పంచాయతి భవనాన్ని మొదటి స్లాబ్ పూర్తి చేయడం జరిగింది. అదేవిధంగా రెండో స్లాబ్ కి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించినరు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ భవన నిర్మాణం పనులను త్వరలో పూర్తి చేయిస్తానని గ్రామంలో ఉన్న సమస్యలపై తాను వెంటనే స్పందిస్తానని కల గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని వారి సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు గానుగు వెంకటేష్, బంటు శ్రీశైలం, పనుల రమేష్, పంచాయతీ కార్యదర్శి ఈ ఓ. శంకర్ గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రీన్ మార్కెట్ పనులను పూర్తి చేయాలి

అదనపు కలెక్టర్ రమేష్

తూప్రాన్, డిసెంబర్ 15 (యదార్థవాది) తూప్రాన్ మున్సిపల్ అల్లాపూర్ శివారులో నిర్మిస్తున్న గ్రీన్ మార్కెట్ యార్డ్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం గ్రీన్ మార్కెట్ నిర్మాణ పనులను ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. మార్కెట్ యార్డు పనులను గోదాములను తరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను కాంట్రాక్టర్లను ఆయన ఆదేశించారు. ముగింపు దశలో ఉన్న పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ జిల్లా అధికారి రియాజ్, డి ఈ ఈ. మాదవరెడ్డి, కాంట్రాక్టర్, తదితరులు ఉన్నారు.

మంచి నీటిని ఉచితంగా ఇవ్వాలి

బోడుప్పల్ డిసెంబర్ 15 (యదార్థవాది) : బోడుప్పల్ లో ఉన్న వీకర్ సెక్షన్ కాలనీలో ప్రతి ఇంటికి ఇదవై వేల లీటర్ల మంచినీరు ఉచితంగా ఇవ్వాలని హెచ్. ఎం. దబ్బు. ఎస్. ఎస్. బి. మేనేజర్ బి.మమతకి సాయిని నవీన్ కుమార్, వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మన బోడుప్పల్ ప్రాంతంలో దాదాపు 40 శాతం పైగా పేద ప్రజలు వలస వచ్చి నివసిస్తున్న వారు ఉన్నారు. ప్రస్తుతం ప్రతి ఇంటికి వేల రూపాయలు వాటర్ బిల్లు రావడం జరుగుతుంది. వేల రూపాయలు బిల్లు కట్టడం అనేది పేద ప్రజలకు తలకు మించిన భారంగా ఉంది. దయచేసి ఈ సమస్యని దృష్టిలో పెట్టుకొని, పక్కనే ఉన్న జి.హెచ్.ఎం.సి. పరిధిలో మన హెచ్. ఎం. దబ్బు. ఎస్. ఎస్. బి. వారు అక్కడ ఉండే ప్రజలకు ప్రతి ఇంటికి ,ఇదవై వేల లీటర్లు ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది. అదే పద్ధతిలో ఇక్కడ నివాసం ఉంటున్నటువంటి పేద ప్రజల ప్రతి ఇంటికి ఉచితంగా ఇవ్వాలని మేనేజర్ మమతను వినతి పత్రం ద్వారా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో 16వ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ సాయిని నవీన్ కుమార్, సీతయ్య, మధు, వినీత్ కుమార్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 17,18 వ తేదీలలో కిస్మత్ పూర్ లోని బిషప్ ఎర్నెస్ట్ పాల్ కోమానపల్లి మెమోరియల్ క్యాంపస్‌లో నిర్వహించనున్న క్రిస్మస్ కార్నివాల్‌కు హాజరు కావాల్సిందిగా ఎమ్మెల్సీ రాజేశ్వర్ రావు ను కలసి ఆయన చేత ప్రోచర్‌ను అవిష్కరింపచేస్తున్న రెవరెండ్ ఎం.ఏసుపాల్ పాస్టర్ జి.బజాక్‌లు.

-రాజేంద్రనగర్, డిసెంబర్ 15 (యదార్థవాది)

విద్యుత్ దీపాలు లేక..
ప్రయాణికుల ఇబ్బందులు

శంకర్ పల్లి, డిసెంబర్ 15 (యదార్థవాది) : శంకర్పల్లి బస్ స్టేషన్ లో విద్యుత్ దీపాలు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పలువురు వ్యక్తం చేశారు. గురువారం రాత్రి శంకర్పల్లి బస్టాండ్ నుండి మార్గం సరైన విద్యుత్తు దీపాలు లేక చుమ్మా చీకటితో ఉండడంతో ప్రయాణికులు బస్టాండ్ లోపలికి నడుచుకుంటూ రావాలంటే భయాందోళనలకు గురవుతున్నారు.. అలాగే యువకులు బస్టాండ్ ఆవరణం మీదుగా బైకులు నడపడంతో ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

తాళాలు పగులగొట్టి..
ఇంట్లోనే నగదు బంగారం చోరీ

రాజేంద్ర నగర్, డిసెంబర్ 15 (యదార్థవాది) : ఇంటికి తాళం వేసి విధులకు వెళ్లి వచ్చేసరికి ఇల్లు గుల్లైన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సర్కిల్ పరిధి హైదర్ గూడా గుమ్మకొండ కాలనీలో యాదగిరి తనభార్య కొడుకుతో కలిసి నివసిస్తున్నాడు. యాదగిరి క్యాబ్ డ్రైవర్ కాగా అతని భార్య స్థానికంగా ఉన్న టైలరింగ్‌లో కొడుకు ప్రైవేట్ జాబ్ నిర్వహిస్తున్నారు. బుధవారం మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో యాదగిరి ఇంటికి తాళం వేసి క్యాబ్ డ్రైవింగ్ కు వెళ్లాడు.రాత్రి 9గంటల ప్రాంతంలో ఇంటికి వచ్చి చూడగా ఇంటి తలుపులు తెరిచి ఉండడంతో భార్య లోనికి వెళ్లి చూడగా అల్మాలలోని వస్తువులన్నీ చిత్రవంతరంగా పడి ఉన్నాయి. అల్మాలలో భద్రపరచిన పది తులాల బంగారు ఆభరణాలు 17 తులాల వెండి ఆభరణాలు 13 వేల నగదు కనిపించలేదు. దీంతో రాజేంద్రనగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. సంఘటన స్థలానికి చేరుకున్న డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్ తన సిబ్బంది.చోరీ జరిగిన తీరును క్షుణ్ణంగా పరిశీలించి పలు కీలక ఆధారాలను గుర్తించినట్టు సమాచారం. అనంతరం గుమ్మకొండ బస్తీతో పాటు ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన సీసీటీవీ ఫుటేజీలను స్వాధీనం చేసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నారు.తెలిసిన వారి పనే అయ్యుంటదని పోలీసులు అనుమానిస్తున్నారు.

పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై సమీక్ష
సమీక్ష సమావేశంలో పాల్గొన్న జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

కొలిమిగుండ్ల, డిసెంబర్ 15 (యదార్థవాది) : కొలిమిగుండ్ల మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ నాగవేణి అధ్యక్షతన 2023, 24సంవత్సరానికి సంబంధించిన గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక, సమీక్ష సమావేశంలో ముఖ్యఅతిథిగా జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ధోని ఆల్ప్రెడ్, ఎంపీడీవో సుబ్బరాజు, సర్పంచులు మొలక రాజారెడ్డి, నందిపాడు గురువు రెడ్డి, కొండయ్య, ఈశ్వరయ్య, రామ లక్ష్మన్న, మూల సుంకమ్మ, లక్ష్మీదేవి, ఇంకా తదితర సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల్లోనే పౌష్టికాహారం

బచ్చన్నపేట, డిసెంబర్ 15 (యదార్థవాది) : అంగన్వాడీ కేంద్రాల్లోనే చిన్నారులతో పాటు గర్భినీలు, బాలింతలకు పౌష్టికాహారం అందించడం జరుగుతుందని ఐసీడీఎస్ బచ్చన్నపేట సూపర్వైజర్ మనోహర అన్నారు.గురువారం మండల కేంద్రంలోని అంజయ్యనగర్ అంగన్వాడీ కేంద్రాన్ని ఆమెతనిఖీ చేశారు.ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల బలోపేతంకు ప్రత్యేక శ్రద్ధ చూపుతుందన్నారు. గర్భినీలు, బాలింతలు,చిన్నారులకు పౌష్టికరమైన ఆహారం అందించేలా దించేలా చర్యలు తీసుకుంటుందన్నారు. అదే విధంగా మాతాశిశు మరణాల నివారణకే ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందన్నారు. బాల్యవివాహాలు జరుగుకుండా టీచర్లు కేంద్రాల పరిధిలో పర్యవేక్షణ జరుపాలన్నారు. అలాంటి సంఘటనలు కన్పిస్తే వెంటనే ఉన్నత అధికారులకు సమాచారం అందించాలన్నారు. కేంద్రాల్లో పిల్లల హాజరు శాతం మరింత పెంచాలని ఆమె సూచించారు. కేంద్రానికి వచ్చే ప్రతీ చిన్నారి ఆరోగ్యంగా ఉండేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ గణపురం కవిత, ఆయా తేలుకంటి రాజేశ్వరీ, చిన్నారులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మిని అందజేసిన ఎర్రబెల్లి

దేవరుప్పుల, డిసెంబర్ 15 (యదార్థవాది) : దేవరుప్పుల పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మీ పథకం ఒక వరమని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మండల కేంద్రానికి చెందిన లబ్ధిదారుల తల్లిదండ్రులు వరికుప్పల లక్ష్మి ఆలకుంట్ల శోభ శివరాత్రి ఎల్లమ్మ లకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆడ బిడ్డలను కన్న తల్లిదండ్రుల ఆర్థిక కష్టాలను తీర్చడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ కళ్యాణ లక్ష్మీ పథకానికి శ్రీకారం చుట్టి రాష్ట్రంలో గొప్పగా అమలు చేస్తున్నారని పేద ప్రజల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలకు రూపకల్పన చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేశం జడ్పిటిసి పళ్ళ భార్గవి సుందర్ రామిరెడ్డి ప్రధాన కార్యదర్శి చింత రవి ఎమ్మార్వో ఎడ్ల రవీందర్ రెడ్డి మండల అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు పిఎసిఎస్ డైర్మన్ లింగాల రమేష్ రెడ్డి మండల రైతు సమన్వయ సమితి కో-ఆర్డినేటర్ ఈదునూరి నరసింహారెడ్డి ఏఎంసీ వైస్ చైర్మన్ అనంతోజు కృష్ణమూర్తి ఏఎంసి డైరెక్టర్లు కూతాటి నరసింహా భాషిపాక బిక్షపతి మైదం జోగేష్ గ్రంథాలయ డైరెక్టర్ కారుపోతుల బిక్షపతి కో-ఆప్షన్ సభ్యులు ఎండి మజార్ పాషా నియోజకవర్గ యూత్ అధ్యక్షులు గడ్డం రాజు మండల యూత్ అధ్యక్షుడు భానోత్ నవీన్ నాయక్ పార్టీ సీనియర్ నాయకులు జోగు సోమనర్సయ్య ఆలకుంట్ల యాదగిరి కొల్లూరు సోమయ్య తోటకూరి కిష్టయ్య పోతిరెడ్డి లీనారెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షులు తాటిపెళ్లి మహేష్ లోడంగి వెంకటేశ్వర్లు ఎల్లబోయిన గిరి యాదవ్ నాయకులు ధరావత్ రాంసింగ్ చింత సోమయ్య చింత పరుశరాములు రాజన్న జోగు బలుమల్లు బలయ్య వీరస్వామి యువజన నాయకులు గుండె రమేష్ గాదరి శ్రీకాంత్ వంగాల చిరంజీవి, పార్టీ నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే జనార్దన్ రెడ్డి పాదయాత్ర

కొలిమిగుండ్ల, డిసెంబర్ 15 (యదార్థవాది) : కొలిమిగుండ్ల మండలంలోని అంకిరెడ్డిపల్లి గ్రామానికి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి చేరుకోగానే గ్రామ టిడిపి నాయకులు,నంద్యాల రామేశ్వర్ రెడ్డి,మండల టిడిపి అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి,వి.ఆర్ లక్ష్మిరెడ్డి, పల్లె వెంకటేశ్వర్ రెడ్డి, వెన్నపూస రామచంద్రారెడ్డి,నంద్యాల నారాయణరెడ్డి, రవీంద్రారెడ్డి, నాయకులు కార్యకర్తలు కలిసి బీసీజనార్దన్ రెడ్డికి గురువారం నాడు పూలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం మాజీఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డిగనుల యజమానులు కార్మికులు టిడిపి నాయకులు కార్యకర్తలతో అంకిరెడ్డిపల్లి గ్రామం నుండి మైనింగ్ చెక్పోస్ట్ వరకు రెండు కిలోమీటర్ల మేర మాజీఎమ్మెల్యే బీసీజనార్దన్ రెడ్డిపాదయాత్రచేశారు.ఈ పాదయాత్రలో ప్రజలు మాజీఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డికి అడుగడుగునా ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తోట అమర్నాథ్ రెడ్డి, తోట నాగమల్లారెడ్డి, తోట పరమేశ్వర్ రెడ్డి, బాయికాటి బ్రదర్స్, వడ్డే కేశవ, వడ్డే కుంచెపు మీసాలరామయ్య, వడ్డే.కుంచపు, అశోక్, సూరపురెడ్డి, విశ్వనాథరెడ్డి, జి.రాజశేఖర్ రెడ్డి, కళ్యాణ్ రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షుడు హుస్సేన్ రెడ్డి, మూల హుస్సేన్ రెడ్డి, అంబటి జయలక్ష్మి రెడ్డి, వివేక్ రెడ్డి, నంద్యాల ప్రసాద్, కోటపాడు, శివరామిరెడ్డి, అందే.రాము, చిన్నపరెడ్డి, చేరెడ్డి, పెద్ద చెన్నారెడ్డి, ఇంకా తదితరునాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మంత్రి సూచనలతో..
డీసీఎంల అడ్డా తరలింపు

బాలాపూర్, డిసెంబర్ 15 (యదార్థవాది) : మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని విశాల్ మార్ట్ దగ్గర ఉన్న డీసీఎం అడ్డాను మంత్రి సబితా ఇంద్రారెడ్డి సూచన మేరకు మంద మల్లమ్మ నుండి ఆర్ సీ ఐ వెళ్లే దారిలో డీసీఎం లు నిలుపుకొనేందుకు అనువైన స్థలం లోకి మార్చారు. ఈ సందర్భంగా మేయర్ దుర్గా దీప్ లాల్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ వీధి వ్యాపారుల కోసం నిర్మించ తలపెట్టిన వ్యాపార సముదాయం నందు నిలబెట్టిన డిసియంలను మంత్రి ఆదేశాల మేరకు డిసియంల వారికి నూతనంగా పార్కింగ్ కోసం కేటాయించిన ఆర్ సిఐ రోడ్డు మంద మల్లమ్మ వెళ్లే దారిలో చదును చేసి నిలుపుటకు అనువైన స్థలం చూపించి అందులో ఏర్పాటు చేసుకోవాలని సూచించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా డిసియం అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ తాము ఎదుర్కొంటున్న ఇబ్బందుల దృష్ట్యా, తమ సమస్యలను గుర్తించి తమకు శాశ్వత పరిష్కారం చూపించే దిశగా మరియు మాకు వ్యాపారం పెరిగే విధంగా ప్రజలకు సౌకర్యంగా ఉండేలా అనువైన స్థలం కేటాయించినందుకు విద్యశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డికి ఎప్పటికి రుణపడి ఉంటామని ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గ దీప్ లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, మీర్పేట్ బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేశ్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భుపేష్ గౌడ్ ,కార్పొరేటర్లు యం నంద కుమార్, వేముల నరసింహా, గజ్జెల రామ్ చందర్ నవీన్ గౌడ్, కో-ఆప్షన్ సభ్యులు పల్లె జంగయ్య, నాయకులు అంజయ్య, సిద్దాల పెద్ద బీరప్ప, జనరల్ సెక్రటరీ జే శ్రీను నాయక్, యూత్ వింగ్ ప్రెసిడెంట్ నాగరాజు, డి.సి.యం అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.మోహన్ రెడ్డి, కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ విద్యా బోధన

- బంగారు తెలంగాణ దిశగా కెసిఆర్
- మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న

దోర్నకల్, డిసెంబర్ 15 (యదార్థవాది): ముఖ్య మంత్రి కే చంద్రశేఖర రావు బంగారు తెలంగాణ దిశగా సంక్షేమ పథకాలు అందిస్తూ పూర్వ విద్యా బోధన విధానాన్ని మారుస్తూ ఇంగ్లీష్ మీడియం విద్య బోధనతో డిజిటల్ విద్య విధానం అమలు చేస్తూ నూతన తరగతి గదులను ఏర్పాటు చేయడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న అన్నారు, గురువారం మున్సిపల్ కేంద్రంలోని ఆరో వార్డులో కౌన్సిలర్ తేజావత్ సంధ్యారాణి ఆధ్వర్యంలో పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ వీరన్న మాట్లాడుతూ మన ఊరు-మన బడి,మన బస్తీ-మన బడి పథకం అద్భుతమైనదని ఎస్సి, బిసి కాలనీలో ప్రైమరీ స్కూల్‌లో 17 లక్షలతో మరమతులు చేపడుతున్నట్లు తెలిపారు. త్రాగు నీరు సౌకర్యాన్ని, విద్యుత్ సౌకర్యం, వాటర్ ట్యాంక్, మధ్యాహ్న భోజనానికి ప్రత్యేక గది నిర్మాణం, మరుగుదొడ్లు మెరుగుపరచడం జరుగుతుందన్నారు. పనుల్లో నాణ్యత విషయంలో రాజీ పడకుండా పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు, కార్యక్రమంలో కౌన్సిలర్ పోటు జనార్దన్, టౌన్ అధ్యక్షులు విద్యాసాగర్, తేజావత్ రమేష్, ఉపాధ్యాయురాలు, స్థానికులు పాల్గొన్నారు.

మహనీయుల సేవలను స్మరించుకోవాలి

బొబ్బిలి, డిసెంబర్ 15 (యదార్థవాది): దేశం కోసం,రాష్ట్రం కోసం చిరస్మరణీయమైన సేవలు అందించి,ప్రాణ త్యాగం చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ పొట్టి శ్రీరాములు సేవలను స్మరించుకుని వారికి నివాళులు అర్పించాల్సిన బాధ్యత ఉందని, నారాయణప్ప వలస పాఠశాల ప్రధానోపాధ్యాయులు రోటరీ క్లబ్ అధ్యక్షులు జే.సి.రాజు అన్నారు. గురువారం పాఠశాలల్లో భారతదేశపు ఉక్కు మనిషిగా పేరుగాంచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ 72వ వర్ధంతిని ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసి, అమరజీవి అయిన పొట్టి శ్రీరాములు72వ వర్ధంతిని పాఠశాలలో విద్యార్థులు నిర్వహించారు. ముందుగా వారి చిత్రపటాలకు పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం జెసి రాజు మాట్లాడుతూ స్వతంత్రానంతరం ఉప ప్రధానిగా, హెూమ్ మినిస్టర్ గా పనిచేసి రాచరిక రాజ్యాలను భారత్‌లో విలీనం చేసి జాతి ఐక్యతకు పాటుపడిన మహనీయుడు పటేల్ అన్నారు. తనకోసం,ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం, ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన అమరజీవి అయిన మహా పురుషుడు శ్రీరాములు అని అన్నారు. భాషా ప్రయుక్త రాష్ట్రాలకు కారణభూతుడైనవాడు సత్యం,అహింసా, హరి జనోద్ధరణ ఆశయాల కొరకు జీవితాంతం కృషి చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అనే కొనియాడారు.

మాజీ ఎమ్మెల్యే..
వెంకట రమణకు ఘన నివాళి

తిరుపతి, డిసెంబర్ 15 (యదార్థవాది) : తిరుపతి మాజీ ఎమ్మెల్యే వర్ధంతి సందర్భంగా ఆయనకు వాళ్ళ కుటుంబ సభ్యులు పార్టీ నాయకులు అభిమానులు ఘన నివాళులర్పించారు. స్థానిక కపిల్ తీర్థం సమీపంలో ఉన్న వెంకటరమణ ఘాట్ వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సతీమణి మాజీ ఎమ్మెల్యే టిడిపి తిరుపతి ఇన్చార్జి సుగుణమ్మ మాట్లాడుతూ వెంకటరమణ తిరుపతి అభివృద్ధికి ఎంతో కృషి చేశారని ఆయన జ్ఞాపకాలు ఎప్పటికీ అన్నారు అనంతరం పేదలకు అన్నదానం నిర్వహించారు రుయా హాస్పిటల్‌లో రోగులకు వారి సహాయకులకు భోజనం ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంజీవి సంజయ్ సురా సుధాకర్ రెడ్డి, దంపూరి భాస్కర్ యాదవ్, బుల్లెట్ రమణ, ఆర్ సి మునికృష్ణ, రవి నాయుడు, చినబాబు, మహేష్ యాదవ్, పుష్పావతి, పూట్ల సురేందర్ నాయుడు, బ్యాంకు శాంతమ్మ, రేవతి తదితరులు పాల్గొన్నారు.

రమేష్ గౌడ్ ను సన్మానించిన గౌడ సంఘం

వనపర్తి, డిసెంబర్15 (యదార్థవాది) : వనపర్తి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన పలుస రమేష్ గౌడ్ ను గురువారం వారి నివాసంలో పెబ్బేరు మండల గౌడ సంఘం అక్కి శ్రీనివాస్ గౌడ్, ఎన్ ఆర్ జి,జి.వెంకటేశ్వర్ గౌడ్, బస్వరాజు గౌడ్ మోహన్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.

రంగనాయక ఆలయాన్ని..
దర్శించుకున్న సినీ దంపతులు

వనపర్తి, డిసెంబర్ 15 (యదార్థవాది) సినిమా హీరో లోహిత్ దంపతులు శ్రీరంగాపురం మండల కెంద్రంలోని గురువారం శ్రీ రంగనాయక ఆలయాన్ని దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా లోహిత్ మాట్లాడుతూ శ్రీశ్రీ రంగానాయక ఆలయం ఎంతో ప్రాచినంగా కట్టడాలతో నిర్మించడంతో ఎంతో అందంగా శిల్పలతో చెక్కబడి భక్తులను కనువిందు చేసి, ఆకర్షించే విధంగా విధంగా ఉందని ఆయన తెలిపారు. ఈ ఆలయం కట్టడం పురాతనమైనదని ఆయన అన్నారు. ఈ రంగనాయక స్వామి ఆలయం ఎంతో చూడ ముచ్చటగా ఆనందంగా ఉందని అన్నారు. ఆలయం చుట్టూ ఉన్న రంగసముద్రం రిజర్వాయర్ చూసి నీటిని చూసి వారు తిలకించారు. ఈ ఆలయం పర్యాటక కేంద్రంగా ఉండడం వల్ల భక్తులకు, ప్రజలకు ఆనందించే విధంగా, ఆకర్షించే విధంగా ఉందని వారు అన్నారు.

అక్రమంగా భూమిలోకి ప్రవేశించి..
వ్యవసాయ పొలాన్ని ధ్వంసం చేశారు
ధ్వంసం చేసిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ రమేష్ కు ఫిర్యాదు

మనోహారాబాద్, డిసెంబర్ 15 (యదార్థవాది) : మనోహారాబాద్ మండల పరిధిలోని కొనైపల్లి గ్రామ శివారులోని సర్వే నెంబర్ 138/రూ.లో 1,ఎకరా.138/ఊ.లో రెండు ఎకరాల 30 గుంటల భూమి పట్ట తెలంగాణలో వచ్చిన పాస్ బుక్ ఉన్నది, కొన్ని సంవత్సరాల నుండి వ్యవసాయం చేసుకుంటూ ఇట్టి పొలంలో జీవనాధారంతో మా కుటుంబం జీవిస్తున్నాము. జీడిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మా భూమిలోకి వచ్చి చెట్లు, ఒరాలు, ధ్వంసం చేసి మమ్మల్ని చంపుతానని భయభ్రాంతులకు గురి చేయడం జరిగిందని భార్య జ్యోతి, పట్టేదారు దుర్గయ్య అడిషనల్ కలెక్టర్ రమేష్ కు ఫిర్యాదు చేయడం జరిగిందీ. తన భూమిలో తాను వ్యవసాయం చేసుకుంటుండగా సదరు వ్యక్తి భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని, అక్రమాలకు పాల్పడిన వ్యక్తిపై కలెక్టర్ కార్యాలయం నుండి పోలీస్ కార్యాలయానికి ఫార్వర్డ్ చేయడం జరిగిందని ఫిర్యాదుదారులు మీడియాతో తెలిపారు.

చెత్త సేకరణపై అవగాహన

శ్రీకాకుళం, డిసెంబర్ 15 (యదార్థవాది) పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో చెత్త సేకరణ పై అవగాహన సమీక్ష నిర్వహించారు. క్లాప్, క్లీన్ ఆంధ్ర ప్రదేశ్ ఐ ఈ సి వారం రోజులు కార్యక్రమంలో భాగంగా గురువారం ఆమదాలవలస పురపాలక సంఘం పరిధిలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు వార్డ్ శానిటేషన్ సెక్రటరీలు, చెత్త వేరు చేయడం, వేరు చేసిన చెత్తను పారిశుధ్య కార్మికులకు ఏ విధంగా అందించాలి, ఇంటి వద్ద ఏ విధంగా డీకంపోస్ చేసుకోవాలి అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yaadharthavaadhi@gmail.com
TEL TEL No.: 02022 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.